Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

సంపుటి : 4

సంచిక : 53

బుధవారం

ఆగస్టు,2,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri


## సూకీకి విముక్తి....

### క్షమాభిక్ష విధించిన సైనిక ప్రభుత్వం



యంగూన్, మయన్మార్ పౌర నేత ఆంగ్ సాన్ సూకీకి విముక్తి లభించింది. ఆమెకు సైనిక ప్రభుత్వం క్షమాభిక్ష కల్పించినట్లు తెలుస్తోంది. బుద్ధ పూర్ణిమ సందర్భంగా సైనిక ప్రభుత్వం ఈ ప్రకటన చేసినట్లు భావిస్తున్నారు. 2021లో సూకీని సైన్యం అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. వేర్వేరు కేసుల్లో ఆమెను దోషిగా తేల్చారు. అయితే దేశవ్యా ప్తంగా దాదాపు ఏడువేల మంది ఖైదీలకు క్షమాభిక్ష కల్పిస్తున్నట్లు స్థానిక మీడియా తెలిపిం ది. క్షమాభిక్ష కింద ఆమెపై ఉన్న అయిదు కేసుల్ని రద్దు చేశారు. మరో 14 కేసులు అలాగే ఉన్నట్లు తాజా సమాచారం ప్రకారం తెలుస్తోంది. రాజధాని నైపితాలో ప్రస్తుతం నోబెల్ గ్రహీత సూకీని హౌజ్ అరెస్టు చేశారు.

## జనన మరణాల నమోదు బిల్లు-2023కి లోక్‌సభ ఆమోదం



న్యూఢిల్లీ,

1969 నాటి జనన మరణాల నమోదు చట్టానికి సవరణలు చేస్తూ కేంద్రం పార్లమెంటు ముందుకు తీసుకొచ్చిన సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. పాత చట్టానికి పలు సవరణలు చేస్తూ కొత్తగా రూపొందించిన జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2023ను కేంద్రం జూలై 26న లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లు మంగళవారం (ఆగస్టు 1న) సభలో చర్చకు వచ్చింది. చర్చ అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదముద్ర వేసింది. సవరించిన బిల్లు ప్రకారం.. ఏదైనా కుటుంబంలో కొత్తగా జననాలు, మరణా ల నమోదుకు ఆధార్ తప్పనిసరి కానుంది. 1969 నాటి జనన, మరణాల నమోదు చట్టం ప్రకారం ఆధార్ తప్పనిసరి కాదు. అంతేగాక కొత్త చట్టం అమల్లోకి వస్తే రిజిస్టర్డ్ జననాలు, మరణాల డేటాను రాష్ట్రాలు తప్పనిసరిగా ఎప్పటికప్పుడు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాతో పంచుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రాలు ప్రతి ఏడాది వార్షిక గణాంక నివేదికలను మాత్రమే పంపుతున్నాయి. 1969 నాటి జనన మరణాల నమోదు చట్టం ప్రకారం జనన ధృవీకరణ పత్రం అనేది కేవలం వయసును తెలియజేసే సర్టిఫికెట్ మాత్రమే. కానీ ఇప్పుడు పాఠశాలల్లో ప్రవేశాలకు, ఓటరుగా నమోదు చేసుకోవడానికి,వివాహాలకు, పాస్‌పోర్టుల జారీకి, ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తులకు జనన ధృవీకరణ పత్రాలను తప్పనిసరి చేయాలని బిల్లు ప్రతిపాదిస్తోంది.

### దళిత సాహిత్య చరిత్రలో ఆద్యుడు

## అన్నాభావు సాఠే

- అన్నాభావు సాఠే భరతమాత ముద్దు బిడ్డ
- అన్నాభావుకు భారత రత్న ఇవ్వాల్సిందే
- ఇందుకోసం బిఆర్ఎస్ పోరాడుతుంది: కేసీఆర్
- కొల్హాపూర్‌కు చేరుకున్న సిఎం కేసీఆర్
- అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు...





హైదరాబాద్,

*మహారాష్ట్ర యుగకవిగా, దళిత సాహిత్య చరిత్రలో ఆద్యుడిగా పేరొందిన అన్నాభావు సాఠే భరతమాత ముద్దు బిడ్డ అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రశంసించారు. అన్నాభా వు సాఠేకు భారతరత్న ఇవ్వాలని, ఈ ప్రతిపాదనకు తెలంగాణ ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. అన్నాభావు సాఠే గొప్పతనాన్ని గుర్తించాలని ప్రధా నమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నానని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్రలోని వాటేగావ్‌లో నిర్వహించిన అన్నాభావు సాఠే 103వ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాఠే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేసీఆర్ ప్రసంగించారు.*

'మహారాష్ట్ర గడ్డకు నా ప్రణామం. అణగారిన వర్గాల కోసం అన్నాభావు గొంతెత్తారు. సమస్యలను చూసి అన్నాభావ్ ఎప్పడూ వెనక్కి తగ్గలేదు. వంచిత, పీడిత ప్రజల తరఫున అన్నాభావ్ నిలిచారు. అన్నాభావు సాఠే గొప్పదనాన్ని రష్యా దేశం గుర్తించింది. కానీ మన దేశం గుర్తించలేకపోయింది. సాఠేను మన దేశం పట్టించుకోలేదు. రష్యా ప్రభుత్వం అన్నాభావ్‌ను పిలిపించి సత్కరించింది. అన్నాభావ్ సాఠేను లోక్‌షాహెర్ బిరుదుతో సత్కరించారు. రష్యాలోని గ్రంథాలయాల్లో అన్నాభావ్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్రలోని కొల్హాపూర్‌కు మంగళవారం మధ్యాహ్నం చేరుకున్నారు. ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరిన కేసీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్, దేశ్ కీ నేత కేసీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొల్హాపూర్ నుంచి నేరుగా మహాలక్ష్మి అమ్మవారి దేవాలయానికి చేరుకున్న సీఎం కేసీఆర్ అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ అమ్మవారిని దర్శించుకున్న కెసిఆర్‌కు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు.

### లోక్‌సభలో ఢిల్లీ ఆర్డినెన్స్

## బిల్లు..



### ఢిల్లీకి సంబంధించి చట్టాలు చేసే అధికారం పార్లమెంటుదే

### విపక్షాల నిరసనల మధ్య ప్రవేశపెట్టిన అమిత్ షా

న్యూఢిల్లీ,

విపక్షాల నిరసనలు, ఆందోళనల మధ్య గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (సవరణ) బిల్లు-2023 ను కేంద్రహోం మంత్రి అమిత్‌షా లోక్‌సభలో మంగళవారం నాడు ప్రవేశపెట్టారు. ఈ ఆర్డినెన్స్‌పై బుధవారంనాడు లోక్‌సభలో చర్చ జరుగనుంది. ఢిల్లీలో చట్టాలు చేసే అధికారం కేంద్రానికి ఉంటుందని, ఇది రాజ్యాంగంలోనే ఉందని బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టిన సందర్భంగా అమిత్ షా అన్నారు. ఢిల్లీ స్టేట్‌కు సంబంధించి ఎలాంటి చట్టాన్నైనా పార్లమెంటు తీసుకురావచ్చని సుప్రీంకోర్టు సైతం చాలా స్పష్టంగా తీర్పునిచ్చిందని చెప్పారు. దీనిపై అభ్యంతరాలన్నీ రాజకీయపర మైనవేనని, బిల్లు ప్రవేశపెట్టేందుకు అనుమతించాలని ఈ సందర్భంగా స్పీకర్‌ను అమిత్‌షా కోరారు. ఈ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమంటూ విపక్షాలు పెద్దఎత్తున చేసిన నినాదాల మధ్య ఆయన సభలో బిల్లు ప్రవేశపెట్టారు. ఈ బిల్లు రాజ్యాంగానికి, సమాఖ్య స్ఫూర్తిగా విరుద్ధమని కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం మొదట్నించీ వ్యతిరేకిస్తోంది.

### సిఎం కెసిఆర్‌ను కలిసి

## కృతజ్ఞతలు తెలిపిన బాజిరెడ్డి



హైదరాబాద్,

టిఎస్ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసినం దుకు సిఎం కెసిఆర్‌కు ఆర్టీసీ ఛైర్మన్ ఎమ్మెల్యే బా జిరెడ్డి గోవర్ధన్ కృతజ్ఞతుల తెలిపారు. ఈ సంద ర్భంగా ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావును ఛైర్మన్ మర్యాదపూర్వకం గా కలిశారు. సిఎ కెసిఆర్ కు బాజిరెడ్డి కృతజ్ఞత లు తెలిపారు. టిఎస్ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ మంత్రి వర్గ సమావేశంలో సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో 43 373 మందిఆర్‌టిసి కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు.

### కరోనాను మించిన వైరస్ వచ్చినా

## తట్టుకుంటాం



హైదరాబాద్,

తెలంగాణలో మరిన్ని అంబులెన్స్‌లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. వాటిని సీఎం కేసీఆర్ జెండా ఊపి నెక్లస్ రోడ్డులోప్రారంభించారు. వీటిలో రెగ్యులర్ అంబులెన్స్‌లు 204 ఉంటే... అమ్మఒడి వాహనాలు 228 ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు 75 లక్ష జనాభాకు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉండేదని ఇప్పుడు దాన్ని 75వేలకు తగ్గించినట్టు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. అంటే ప్రస్తుతం తెలంగాణలో 75 మంది జనాభాకు ఒక అంబులెన్స్ అందుబాటు ఉందన్నారు. 2014 లో 321 అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటే ఇప్పుడు దాని సంఖ్యను 455కు పెంచినట్టు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఆశాలకు తీపి కబురు అందించారు. వారి సెల్‌ఫోన్ బిల్లును ఇక ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. అలాగే నగరంలో స్మార్ట్ ఫోన్లు కొనిస్తామని ప్రకటించారు. ఆశాల కృషి వల్ల ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరిగాయన్నారు.

రాష్ట్రం రాకముందు ప్రభుత్వ దవాఖానల్లో 30 శాతం ప్రసవాలు జరిగేవని, ఇప్పుడు ఆ శాఖ 70 శాతానికి



### తెలంగాణలో మరిన్ని అంబులెన్స్‌లు

### నెక్లెస్ రోడ్డులో ప్రారంభించిన సిఎం కేసీఆర్

పెరిగిందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎన్నో ప్రైవేటు నర్సింగ్ హోంలు మూ తపడ్డాయన్నారు. సర్కారు వైద్యంపట్ల ప్రజలకు నమ్మకం పెరిగింద ని చెప్పారు. అమ్మఒడి వాహనాల ద్వారా ప్రతిరోజు 4 వేల మంది గర్భిణులకు సేవలు అందుతున్నాయని చెప్పారు. ఆశావర్కర్ల సెల్ ఫోన్ బిల్లుల ను ఇకపై ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి హరీశ్ అన్నా రు. వారికి స్మార్ట్‌ఫోన్లు ఇవ్వాలని సర్కారు నిర్ణయించిందని చెప్పా రు. అంబు లెన్సులను డైనమిక్ పొజిషన్ చేయాలని అనుకుంటున్నామని వెల్లడించారు. 108 ఉద్యోగులకు నాలుగు స్లాబులు గా వేతనాలు పెంచనున్నామని చెప్పారు. బీజేపీ పాలిత రా ష్ట్రాల్లో స్కాము లు ఉంటే తెలంగాణలో స్కీములు ఉన్నాయ ని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న రా ష్ట్రాల్లో ఎక్కడ చూసిన కొట్లాటలు, అవినీతి కనిపిస్తాయని వి మర్శించారు. ఆరోగ్య రంగంలో దేశానికే తెలంగాణ ఆద ర్శంగా నిలిచిందని చెప్పారు.

### కేబినేట్ నిర్ణయాలను

## ప్రజల్లోకి వెళ్లండి

### కార్యక్రమాలను ప్రచారం చేయండి

### పార్టీ శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం..



హైదరాబాద్,

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు నాయకత్వంలో సోమ వారం జరిగిన క్యాబినెట్ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకు న్న అద్భుతమైన ప్రజానుకూల నిర్ణయాలను ప్రజల్లోకి తీ సుకువెళ్లేలా కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి వర్కిం గ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారక రామారావు పార్టీ శ్రేణులను కోరారు.

మంగళవారం ఉదయం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, పార్టీ జనరల్ సెక్రెటరీలు, జిల్లా పార్టీ అధ్య క్షులతో మంత్రి కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. దేశ చరిత్రలో గతంలో ఏ ప్రభుత్వ హయాంలో కూడా తీ సుకోని విధంగా సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను ఆ యా వర్గాల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉన్నదని నే తలకు కేటీఆర్ చెప్పారు.

## ప్రజానాడి






### నిండు కుండల్లా సాగర్

## ప్రాజెక్టులు

నిజామాబాద్: తెలంగాణలో భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు భారీ వరద వస్తుం డటంతో శ్రీరాంసాగర్ 26 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఇక గోదావరిపై ఉన్న ప్రా జెక్టులన్నీ నిండుకుండల్లా మారిపోయా యి. దీంతో అప్రమత్తమైన అధికారు లు... గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడు దల చేస్తున్నారు. ఇందులో భాగంగా... నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తారు. సుమారు 2, 22,216 క్యూసెక్కుల నీరు వస్తుండ డంతో డ్యాం అధికారులు ముందుజాగ్ర త్తగా 26 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యం 90 టీఎంసీలు(10 91 అడుగులు నీటి మట్టం) కాగా.. ప్రస్తుతం 75 వేల టీఎంసీల ( 1087.7 అడుగుల నీ టిమట్టం) నీరు ఉంది. ప్రాజెక్టులోకి వరద మరిత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు నిజాంసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. నాలుగు గేట్లు ఎత్తి నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. 26,800 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1405 అడుగులు కాగా ప్రస్తుతం 1403 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 14. 568 టీఎంసీల నీరు నిలువ ఉందని అధికారులు తెలిపారు. పరివా హక ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. లోయర్ మానేరు జలాశయానికి భారీగా వరద చేరింది. ఎల్ఎండీ పూర్తి స్థాయి నీటిమట్టం 24.034 టీఎంసీలు కాగా ప్రస్తుతం 16 టీఎంసీల నీరు ఉంది.రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వరద బాధిత ప్రాంతాలలో ముమ్మరంగా సహాయ, పునరావాస కార్యక్రమా లు చేపట్టాలని సీఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు భారీ వర్షాలు, వరదల జిల్లాల్లో చేపట్టిన సహాయ, పునరావాస చర్యలు, ముందు జాగ్రత చర్యలపై సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం పట్టణానికి వెంటనే ఒక ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని..

## సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



రాయికల్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

మండలం మైతాపూర్ గ్రామంలో రూ. 45 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం గ్రామంలో దుర్గ మాత ఆలయంలో దుర్గమాత ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్, జడ్పిటిసి అశ్విని జాదవ్, సర్పంచ్ అజారుద్దీన్, మున్సిపల్ చైర్మెన్ మోర హనుమండ్లు, ఏఎంసీ చైర్మన్ రాణి సాయికుమార్, ఫాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఎంపిడిఓ సంతోష్, ఏఈ ప్రసాద్, మాజీ ఏఎంసి చైర్మెన్ గన్నే రాజీ రెడ్డి, జిల్లా ఎంపీటీసీ ల ఫోరం నాగరాజు, రాయికల్ పట్టణ అధ్యక్షులు ఇంతియాజ్, యూత్ మండల అధ్యక్షులు వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు అమరేందర్, నాయకులు వికాస్, ఫరీద్, గణేష్, శ్రీనివాస్, కిష్టయ్య, జలంధర్, నారాయణ, శివానందం, భాష, సుమన్, రాజిరెడ్డి, తలారి రమేష్, రాములు, భవాని, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు జమ్మికుంట గురుకుల విద్యార్థులు ఎంపిక

జమ్మికుంట ఆగస్ట్ 01 (ప్రజామంటలు)



ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల %డ% కళాశాల జమ్మికుంట కు చెందిన అండర్ 16 విభాగంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎంపీసీ ఎస్. వంశీ 100 మీటర్ లో బంగారు పథకం, 400 మీటర్ లో వెండి పథకం సాధించాడు. అండర్ 18 విభాగంలో జావలిన్ త్రో లో ఎం.పీ.సీ. ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న డి. అభిలాష్ వెండి పతక%శీ% సాధించారు. ఈ నెల హనుమకొండలో 07-08-2023 సోమవారం జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని తెలంగాణ గురుకుల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల %డ% కళాశాల ప్రిన్సిపాల్ బి. కుమారస్వామి, ఫిజికల్ డైరెక్టర్, సిహెచ్.సుమన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎస్. రాజేందర్ మరియు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నీట మునిగిన కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే



కోరుట్ల టౌన్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

కోరుట్ల పట్టణం లోఇటీవల కురిసిన భారీ వర్షాలకు 9,10,11 వార్డులు వరద ముంచెత్తడంతో మూడు వార్డులు నీట మునిగి ఆస్తి నష్టం సంభవించిన కారణంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మంగళవారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వరదలు రాకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని, అలాగే తీవ్రంగా నష్టపోయిన వారికి ప్రభుత్వం తరఫునుండి నష్టపరిహారాన్ని అందే విధంగా కృషి చేస్తానని, నష్టపోయినవారు అధైర్య పడవద్దని వారికి భరోసా ఇచ్చారు. వారి వెంట కోరుట్ల బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



కోరుట్ల రూరల్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

ధర్మారం గ్రామంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ వారు తల్లిపాల గురించి తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సంవత్సరం తల్లిపాల వారోత్సవాల యొక్క అంశం తల్లులు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని ఉద్యోగస్తులైన తల్లులు పిల్లలకు తల్లి పాలను ఇచ్చేలా సహకరించాలని కోరారు .అంతే కాకుండా పిల్లలకు ముర్రుపాలు తప్పకుండా పట్టాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని ఈ పాలవల్ల పిల్లలకు బలవర్ధకమైన పోషకాలు లభిస్తాయని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇప్ప మంగ రాజేందర్, ఎంపిటిసి నాగిరెడ్డి సుభాష్ రెడ్డి, ఉప సర్పంచ్ పొలాస రాజమౌళి, ఎంపీడీవో నీరజ వార్డు మెంబర్స్ విజయ్ రెడ్డి కార్యదర్శి శేఖర్ హెల్త్ డిపార్ట్మెంట్ నుండి దేవి ప్రసన్న, ఆశ వర్కర్లు సుమ, అంగన్వాడీ టీచర్లు, ఇందిరమ్మ, సుమలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ షైనీమాద్య హాజరయ్యారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం: జిల్లా ఎస్పీ భాస్కర్



జగిత్యాల ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాన్ని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. మంగళ వారం స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో పోలీస్ , సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ అనే ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన, ట్రాఫిక్ నియమాలు పాటించే వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ట్రాఫిక్ నియమాలు పాటించడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకున్నప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించ గలుగుతామన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న గమ్యం చేరడం ముఖ్య ఉద్దేశం కాబట్టి ఎంత ఎక్కువ వేగంగా వెళ్ళినా ఒక రెండు మూడు నిమిషాల్లో ముందు మాత్రమే చేరుకోగలమని కానీ అది ఏదైనా ప్రమాదం జరిగితే ఒక నిండు జీవితం బలి కావడం జరుగుతుందని కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వీలైనంతవరకు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. దురదృష్టవశాత్తు ఎక్కువ మంది యువతే రోడ్డు ప్రమాదాల భారిన పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని ముఖ్యంగా సాయంత్రం 6 నుండి 9 గంటల మధ్యలో ఎక్కువ ప్రమాదంలో జరుగుతున్నాయని కావున యువత వాహన వేగాన్ని నియంత్రణతో నడపాలని అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని సూచించారు.ట్రాఫిక్ నియమాలు పాటించనప్పుడు ఏ విధంగా అయితే చలనలు ,జైలు శిక్షలు విధించడం జరుగుతుందో అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు పాటించి సరైన పద్ధతిలో వెళ్లే వారికి కూడా బహుమతులు ప్రధానం చేయడం ద్వారా ఇతరులు మోటివేట్ అయి ట్రాఫిక్ నియమాలు పాటిస్తారనే ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యపరిచే విధంగా కృషి చేస్తున్న ఎన్జీవో ఓజా ని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు పాటించి, వాహనాలు నడుపునప్పుడు హెల్మెట్ ధరించిన వారికి జిల్లా ఎస్పీ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి , ఎన్జీవో ఓజా, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ఇన్స్పెక్టర్ రఫీ ఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ. రామచంద్ర0 , ఆర్ఎస్ఐ కృష్ణ, సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ వారి బృందం, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలి

## - ప్రతి విద్యార్థి ఒక్కో మొక్కను నాటాలి - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





జగిత్యాల ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకుంటూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి హరితహారం కార్యక్రమంలో ఒక్కో మొక్కను నాటాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రోటరీ క్లబ్, ఆపి, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు దివ్యంగులకు వీల్ చైర్ లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్ తో పాటు రోటరీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మంచాల కృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ సిరిసిల్ల శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు ఏవిఎల్ ఎన్ చారి, ఎన్. రాజు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ మున్సిపల్ కమిషనర్ జి అనిల్ కుమార్, డిఈ రాజేశ్వర్, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీయర్ శ్రీకాంత్ తో పాటు కళాశాల ప్రిన్సిపల్ వై సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పడాల తిరుపతి తో పాటు వార్డ్ కౌన్సిలర్ చుక్క నవీన్ మరియుఇతఇల వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్ తదితరులు మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సతీమణి రాధికతో పాటు మంచాల జయ, వసంత విఎల్ ఎన్ చారి, కరీంనగర్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు పట్నం వేణుగోపాల్, సామాజిక కార్యకర్త ఉత్తూరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... రోటరీ క్లబ్, ఆపి, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను అవగాహన చేసుకుంటూ పర్యావరణ పరిరక్షణలో విద్యార్థినీ, విద్యార్థులు తమ భాగస్వామ్యాన్ని విస్మరించకుండా సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. అలాగే, ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యారంగం అభివృద్ధి కోసం చేస్తున్న కృషి గొప్పదన్నారు. అనంతరం కళాశాల ఆవరణలలో మొక్కలు నాటారు.

# వరద బాధితులకు వెంటనే సహాయం అందించాలి

## - జువ్వాడి కృష్ణారావు డిమాండ్



కోరుట్ల టౌన్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

కోరుట్ల పట్టణానికి సంబంధించిన తాళ్లచెరువు పునర్నిర్మాణంలో భాగంగా అవినీతికి పాల్పడి నిర్మాణానికి సంబంధించిన వ్యవహారం పూర్తిగా భ్రష్టు పట్టించడం వల్ల ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంకు ఉపద్రవం ముంచుకొచ్చిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈరోజు కోరుట్ల లో మాట్లాడు చు తాళ్ళచెరువు నీరు మరియు అలాగే పట్టణం పైనున్న చెరువుల నీరు కూడా వాగు ద్వారా వచ్చి ఒకసారి ఉప్పొంగిందని దీంతో నది తీర ప్రాంతంలోని ఇల్లు సుమారు 200 దెబ్బతిన్నాయని వీరిని ప్రభుత్వపరంగా ఇప్పటికి కూడా ఆదుకోలేదని కోరుట్ల శాసనసభ్యుడు ఇప్పటివరకు కూడా ఈ ప్రాంతంలో పర్యటించకపోవడం చాలా దారుణమని అత్యంత దౌర్భాగ్యమైన వ్యవహారమని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గానికి ఇంత ఉపద్రవం ముంచుకొస్తే స్థానిక ఎమ్మెల్యే విహారయాత్రలు చేస్తున్నాడని ఇలాంటి ఎమ్మెల్యేకు ఒక్క నిమిషం కూడా పదవిలో కొనసాగే అర్హత లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు అన్నారు. తక్షణం వరద బాధితులకు సహాయం అందించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సెంట్రల్ లైటింగ్ మధ్యన గల చెట్లకు డ్రిప్ ద్వారా నీరు అందించడానికి ముప్పై లక్షల రూపాయలు కేటాయించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఇట్టి నిధుల్ని శివారు కాలనీ లకు వరద తాకిడి ఉన్నవద్ద రోడ్లు, మురికి కాలువలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం 19వ వార్డు కౌన్సిలర్ నాజియాపర్విన్ ఎంఎ నయీమ్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురిసిన ప్రాంతాలు సందర్శించిన బికెఎంఎస్, సీపీఐ



జనగామ ఆగస్ట్ 01 (ప్రజామంటలు):

బికెఎంఎస్, సీపీఐ జనగామ జిల్లా ఆధ్వర్యంలో వర్షాలు కురిసి ఇసుక మెటలు కప్పుకొని మునిగిపోయిన పొలాలను మంగళవారం సందర్శించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ మాట్లాడుతూ....చిల్పూర్ తరిగొప్పుల మండలాల్లో దాదాపు పది మంది వ్యవసాయ పొలాలు తిరిగి చూశామని, దాదాపుగా 25 ఎకరాల్లో ఇసుక మెటలు పరుపులు పర్చుకున్నాయన్నారు. పలు మండలాల్లో అధికారులు వెంటనే సర్వే చేసి ఎకరాకు 20 వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతలో కురిసిన వర్షాలకు నోటికొచ్చిన పంటలకు రాళ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు ఇప్పటికీ అందలేదని, రైతుల పట్ల నిర్లక్ష్యం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు కోల్పోతామన్నారు. రైతులకు అందని ద్రాక్షగా అందిందని, కన్నీళ్ళు మిగులుతున్నాయన్నారు. వెంటనే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని జనార్దన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాతూరి సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్, బికెఎంఎస్ చిల్పూర్ మండల కార్యదర్శి పిట్టల కుమారస్వామి పాల్గొన్నారు.



మండలంలోని మంగళపల్లిలో ఇటీవల మరణించిన ఎమునూరి ఒనేష్ కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక బీజేపీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేసిన సంపత్, రమేష్, సాగర్, అశోక్, కుమారస్వామి, మల్లయ్య, సంపత్, రాజు, బబ్బులు, శ్రీకాంత్, సాంబరాజు.

## ప్రమాదం జరిగితే తప్ప స్పందించరా..? - నడిరోడ్డుపై ముప్పుగా మారిన పగిలిన వాటర్ ఛాంబర్



సికింద్రాబాద్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

సిటీలో వాటర్ వర్క్స్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం సామాన్యుల పాలిట శాపంగా మారింది. బన్సీలాల్ పేట్ డివిజన్ న్యూ బోయిగూడ లో ఓ మంచినీటి పైప్ లైన్ వాల్ ఛాంబర్ పగిలి ఉండటం ప్రమాదాలకు నెలవుగా మారింది. న్యూ బోయిగూడ ఇంటి నెంబర్. 6%--3--%346 కట్టెల మండి మెయిన్ రోడ్డులో నిత్యం వేలాది మంది జనాలు రాక పోకలు సాగిస్తుంటారు. అయితే అక్కడే మెయిన్ రోడ్డుపై పగిలి ఉన్న మంచి నీటి పైప్ లైన్ వాల్ చాంబర్ లో ఎవరైన పడి, ప్రాణాలకు హాని కలిగితే బాధ్యులు ఎవరని...? స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే వాటర్ వర్క్స్ అధికారులు స్పందించి, పగిలిన పైప్ లైన్ వాటర్ ఛాంబర్ కు మరమ్మతులు నిర్వహించాలని కోరుతున్నారు.

## డాక్టర్ లయన్ గంగిశెట్టి ప్రమోద్, లయన్ కృష్ణ జీవన్ బజాజు లకు మల్టిపుల్ అవార్డు







జనగామ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎండీ 320 ఆధ్వర్యంలో కెవిఆర్ కన్వెన్షన్ లో అట్టహాసంగా నిర్వహించారు. 2022-23 సంవత్సరములో ఉత్తమ సేవలు అందించిన రీజియన్ ఛైర్మన్ గా లయన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, లయన్ కృష్ణ జీవన్ బజాజ్, గవర్నర్ లయిజన్ ఆఫీసర్ లకు మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, జిల్లా గవర్నర్ కన్న పరుశు రాములు అధ్వర్యంలో అవార్డ్స్ అందజేశారు. అవార్డ్ గ్రహీతలు గంగి శెట్టి ప్రమోద్ కుమార్, కృష్ణ జీవన్ బజాజ్ లు మాట్లాడుతూ ఈ అవార్డ్ తీసుకోవడం చాలా సంతోషముగా ఉందని, ఇంకా మరింత బాధ్యత పెరింగిందని, ముందు కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి అందరి మన్ననలు పొందుతామని తెలిపారు. ఈ కార్యక్రమములో కాసం అంజయ్య, పజ్జూరి గోపయ్య, జయహారి, సంజీవ రెడ్డి, రాజమౌళి, కుతటి ఉప్పలయ్య, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, జైన రమేష్, ప్రస్తుత గవర్నర్ వెంకటేశ్వర రావు, ముచ రాజిరెడ్డి అభినందనలు తెలిపారు.

## వెల్దుర్తి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



జగిత్యాల ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

వెల్దుర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం యందు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ..... ముర్రుపాల ప్రాముఖ్యత బిడ్డకు ముర్రుపాలు పట్టడం వల్ల మొదటి టీకా ఇవ్వడంతో సమానమని మొదటి ఆరు నెలలు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని ఆరు నెలల తర్వాత బిడ్డకు అనుబంధ పోషకాహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని బిడ్డకు తల్లిపాలు పట్టడం ద్వారా బిడ్డకు తల్లికి కలిగే మేలును గురించి పూర్తి అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్ర ప్రవీణ్, సెక్రటరీ శ్రీనివాస్, కరోబార్ భరణి, స్కూల్ టీచర్ లలితా రాణి, గర్భిణీలు, తల్లులు, కిశోర బాలికలు, అంగన్వాడి ఆయా పాల్గొన్నారు.

## లక్ష్మీ గణేష్ మందిరం సందర్శించిన డా. బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి



జగిత్యాల ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

కరీంనగర్ రోడ్ లోని శ్రీ లక్ష్మీ గణేష్ మందిరంలో మంగళ వారం సత్సంగం జరిగింది. ఇట్టి సత్సంగానికి శృంగేరి శారదా పీఠం ఆస్థాన పౌరాణికులు, పురాణ ప్రవచన నిధి, బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, వేంచేసి లక్ష్మీ గణేశునికి ప్రత్యేక పూజలు జరిపారు,. భక్తులందరికీ ప్రత్యేక అనుగ్రహ భాషణం గా వించారు .సత్సంగం లో పాల్గొనడం వల్ల కామ, క్రోధ, లోభ, మోహాలు, నశించి సచ్చీలురౌతారని, ప్రతి ఒక్కరు సత్సంగంలో తప్పకుండా పాల్గొనాలని అభిలాషించారు. హారతి అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈనాటి కార్యక్రమంలో కోటగిరి శ్రవణ్ కుమార్, జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతి రావు, పల్లెర్ల కిషన్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు వాగు కట్టలు తెగి పొలాల్లో ఇసుకమేటలుపరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల రూరల్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగు కట్టలు, రోడ్లు తెగిపోవడం, పంట పొలాల్లో ఇసుక మేటలు వేయటం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లగా అయా ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నష్టాన్ని త్వరగా అంచనా వేసి,తెగిపోయిన కట్టలు, రోడ్లకు త్వరితగతిన తాత్కాలిక మరమత్తులు చేయాలని అధికారులని ఆదేశించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వెంట రైతు బందు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, సర్పంచ్ బోనగిరి నారాయణ, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ శేకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు స్వామిరెడ్డి, నాయకులు రాజీ రెడ్డి, గంగాధర్, శ్రీనివాస్, మల్లేశం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగ కొనసాగుతున్న భాగవతం



జగిత్యాల ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

జగిత్యాల వాసవి గార్డెన్ లో అధిక శ్రావణమాసం సందర్భంగా శృంగేరి శారదా పీఠం ఆస్థాన పౌరాణికులు పురాణ ప్రవచన నిధి బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే, ప్రముఖ వ్యాపారవేత్తలు ఊటూరి రమాదేవి ,అశోక్ బాబు ఆధ్వర్యంలో నడుస్తున్న భాగవత సప్తాహం మంగళవారం రెండవ రోజుకు చేరింది. భీష్మ స్థవం, కుంతీల దేవకృతి సంవాదం, మొదలైన ఘట్టాలను హృద్యంగా వినిపించారు, భాగవతంలోని అనేక అంశాలను కళ్ళకు కట్టినట్టు చెబుతుంటే, శ్రోతలు మంత్ర ముగ్ధులై విన్నారు. ప్రవచనం మధ్యలో అనేక హాస్య చతురోక్తులు, శ్రోతలను కడుపుబ్బ నవ్వి స్తున్నాయి. నిర్వాహకులు వూటూరు అశోక్ బాబు, రమాదేవి ,దంపతులు భక్తులకు ఉదయం అల్పాహారం పాకెట్లు, సాయంత్రం భోజనం ప్యాకెట్లు, అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వూటూరి ఓంకార్ నాథ్, నవత, బొల్లం వంశీకృష్ణ, స్పందన, రేణిగుంట ఉమాశంకర్, సృజన, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.



భీమదేవరపల్లి మండలం ముస్తాఫాపూర్ లో పల్లె పల్లెకు ప్రవీణన్న. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## విశ్వంభర సాహిత్య సంస్థ జనగామ ఆధ్వర్యంలో సినారె జయంతి




జనగామ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

విశ్వంభర సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో సినారె జయంతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రేణుకుంట్ల మురళి అధ్యక్షతన (జూమ్)అంతర్జాలంలో సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సినారె జీవిత చరిత్ర, ఆయన రాసిన కవితలు, గజల్స్, మహా కావ్యాల గురించి చాలా లోతుగా చర్చించారు. ప్రముఖ కవి,రచయిత పానుగంటి రామమూర్తి తొలి పలకులు పలుకుతూ విశ్వంభర నుండి "నేను (మనిషి) పుట్టక ముందు మబ్బులెంతగా ఎదుర చూసాయో,చూపుల సోపానాలపై సాగివచ్చి తమను పిండుకకునే తపన ఏదని!" ఆలపిస్తూ, సినారెతో తనకున్న సాహిత్య అనుబంధాన్ని తెలిపారు.వరంగల్ జిల్లా నుండి ప్రముఖ కవి,రచయిత డాక్టర్ కాసర్ల రంగారావు మాట్లాడుతూ సినారె గురించి ఎంత చెప్పినా తక్కువే నని సాహిత్యం లో పెద్ద దిగ్గజం మని,తెలుగు సాహిత్యం లోకానికి నిండు చంద్రుడు అని ప్రశంసించారు. విశిష్ట అతిథిగా తేజ ఆర్ట్స్ క్రియేషన్స్ డాక్టర్ పోరెడ్డి రంగయ్య మాట్లాడుతూ .... సినారె తెలుగు సాహిత్యంలో పెద్ద శిఖరం, ఎనలేని సేవ చేశారని,అతను రాసిన విశ్వంభర కావ్యానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించిందని,సినీ రంగంలో అతను రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయని, ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని,"నవ్వని పువ్వు" మొదలుకొని, "అలలెత్తే అడుగులు," నింగికెగిరే చెట్లు " వరకు 18 ప్రక్రియలలో సుమారు 90 గ్రంథాలు రచించారని ప్రసంగించారు. సినారె రాసిన చైతన్య గీతాలు, గజల్స్ ను ఆలపిస్తూ కవులను ప్రోత్సహిస్తూ, సినారె తో తనకు అనుబంధాన్ని పాలువంచుకున్నారు. ఈ సమావేశంలో ప్రముఖ కవి,రచయిత,సామాజిక ఉద్యమ నాయకులు, కవులు కళాకారుల వేదిక కన్వీనర్ జి. క్రిష్ణ, సరస్వతీ సంసేవక శ్రీ పోతన భాగవత మణిపూసల సృష్టికర్త వేముల సాయిచరణ్,పోతన సాహిత్య పీఠం పాలకుర్తి నుండి ప్రముఖ కవి, రచయిత మాన్యపు భుజేందర్, ప్రముఖ కవులు, రచయితలు గడ్డం మనోజ్ కుమార్, డాక్టర్ సదానందం పాల్గొన్నారు. జనగామ, వరంగల్, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల నుండి కవులు, రచయితలు ఈ జూమ్ సమావేశంలో పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో విద్యా వ్యవస్థ రక్షణ కోసం విద్యార్థి జెఎసి మరో పోరాటం

జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):

జనగామ జిల్లా కోసం పోరాడిన విద్యార్థులకు జనగామ జిల్లాలో భవిష్యత్తు లేకుండా చేశారని జనగామ జిల్లా విద్యార్థి జెఎసి ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాలు సమావేశమై జనగామ జిల్లాలో విద్యా వ్యవస్థ ప్రస్తుత స్థితిగతులపై చర్చించాయి. ఈ సంధ్బంగా వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ.... జనగామ జిల్లాలో విద్యా వ్యవస్థను కావాలని నాశనం చేశారని, జిల్లా కేంద్రంలో బిసి,ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ స్టడీ సర్కిల్లు ఏర్పాటు చేయాలని ఎన్నో సం.లుగా పోరాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ మాట్లాడుతూ జిల్లా కోసం పోరాడిన విద్యార్థుల మీద కేసులు పెట్టి సిగ్గు లేకుండా అధికారం అనుభవిస్తున్న వారు, కనీసం జనగామ జిల్లాలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన ప్రభుత్వ పాలిటెక్నిక్, నర్సింగ్ కాలేజీలు తేలేకపోయారని విమర్శించారు. విజెఎస్ జిల్లా అధ్యక్షుడు బండి రాకేష్ గౌడ్ మాట్లాడుతూ.... జనగామ జిల్లాలో విద్యార్థులకు చదవడానికి కాలేజీలు లేవని ఆరోపించారు, టిజివిపి జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్ మాట్లాడుతూ జనగామ జిల్లాకి యునివర్సటీ పిజి కాలేజ్, ఐటిఐ కాలేజీలకు స్థలం కేటాయించిన కూడా నిర్మాణం చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో కార్పొరేట్ విద్యా వ్యవస్థను పెంచడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు, బిసిఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆసర్ల సుభాష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనగామ జిల్లాలో ఎటువంటి నూతన వద్యా సంస్థలను ఏర్పాటు చేయకపోవడం ఇక్కడి నాయకుల అసమర్ధతకు అద్దం పడుతుందని తెలిపారు. టిబివిఎస్




జిల్లా అధ్యక్షుడు బనుక శివరాం గౌడ్ మాట్లాడుతూ.... జనగామ జిల్లాకి కేంద్రీయ విశ్వవిద్యాలయం కావాలని ఏ నాయకుడు ప్రయత్నం చేయలేదని తెలిపారు, కొలిపాక శివరాజ్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో కాలేజీలు మూతబడుతున్నా కూడా వాటిని పరిరక్షించాలని ఆలోచన ఎవరూ చేయడం లేదని తెలిపారు, జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్ మాట్లాడుతూ.... జనగామ ఎమ్మెల్యే ఒక్కరోజు కూడా విద్యావ్యవస్థ అభివృద్ధి కోసం సమీక్ష కూడా నిర్వహించలేదని ఆరోపించారు. సేవా లాల్ విద్యార్థి సేన జిల్లా నాయకుడు అనిల్ చౌహాన్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను కాపాడడానికి విద్యార్థి సంఘాలు ఐక్య పోరాటం చేస్తామని తెలిపారు. టియువియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో 2 ఇంజనీరింగ్ కళాశాలలు, 3బి ఫార్మసీ, ఇంటర్ కాలేజీలు, బిఇడి కాలేజీలు ఇలా ఎన్నో కాలేజీలు మూతపడుతున్న నాయకులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వెంపటి అజయ్, రమేష్, శ్రీను, అనిల్ పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

### - పాలాభిషేకం చేస్తున్న ఆర్టీసీ కార్మికులతో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి



హుజురాబాద్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

హుజురాబాద్ బస్ డిపోలో మంగళవారం రోజున కేసీఆర్ చిత్రపటానికి ఆర్టీసీ కార్మికులతో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ టీఎస్ ఆర్టీసీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసినందుకు కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 43,300 మంది కార్మికులను ప్రభుత్వంలోకి తీసుకోవడం మంచి శుభ పరిణామం అని, అదే విధంగా హుజురాబాద్ డిపోలో పనిచేస్తున్న 277 మంది కార్మికుల వారి కళ్ళలో ఆనందం చూశాను అన్నారు. రానున్న రోజుల్లో ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. టీఎస్ ఆర్టీసీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసినందుకు ఉద్యోగులు, కార్మికులు అందరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, హుజురాబాద్ మునిసిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ ఎంపీపీ ఇరుముల్లా రాణి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మరియు ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కెజీబీవీ ఉపాధ్యాయులకు టైం స్కేల్ వర్తింపజేయాలి



గొల్లపల్లి ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన సిబ్బందికి కనీస వేతనం వర్తింపజేయాలని పిఆర్టీయు టీఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనంద్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గొల్లపల్లి కేజీబీవీ, మోడల్ స్కూల్, వెనుగమట్ల, చిల్వకోడూరు, రాఘవపట్నం గొల్లపల్లి, శ్రీరాములపల్లి చెందోలి, రంగదాముని పల్లె పాఠశాలల్లో పిఆర్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో పలువురు ఉపాధ్యాయులకు సభ్యత్వం కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల వలె కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సెలవులు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఏవిఎన్ రాజు, మండల శాఖ అధ్యక్షుడు మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఉమేష్, జిల్లా బాధ్యులు దేవేందర్, గంగాధర్ ,శ్రీనివాస్, ప్రశాంతి ప్రశాంత్, లక్ష్మణ్ తదితర ఉపాధ్యాయ సంఘం నాయకులతో పాటు కేజీబీవీ ప్రత్యేక అధికారిణి పద్మ ఉపాధ్యాయులు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ బోయినపల్లి ఆనంద్ రావు, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు మరియు పిఆర్టీయు టీఎస్ జిల్లా మండల బాధ్యులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



గొల్లపల్లి ఆగస్టు 01 (ప్రజామంటలు)

గొల్లపల్లి మండల కేంద్రంలో గ్రామాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో జరుపుతారు. దీనిలో భాగంగా పుట్టిన వెంటనే మర్రిపాలు పట్టించీ పసుపు రంగులో జిగుటగా ఉంటాయని మురుపాలలో వ్యాధి నిరోధక శక్తి కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుందని తల్లులకు వివరించారు తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరమని తల్లిపాల వలన పిల్లలు అనేక వ్యాధుల నుంచి రక్షించబడతారని మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వవలెనని బిడ్డ ఎదుగుదలకు అభివృద్ధికి తోడ్పడుతుందని వేరే ఏ ఆహార పదార్థాలు ఇవ్వరాదని సిజేరియన్ అయినా తల్లులు పిల్లలకు తప్పకుండా పాలు పట్టించవలెనని తల్లిపాలు ఇవ్వడం అనేది తల్లి బిడ్డల హక్కు ఉద్యోగస్తులైన వారు పనిచేసే ప్రదేశాలలో వారికి తప్పకుండా తల్లిపాలు ఇచ్చే విధంగా ప్రోత్సహించాలని తల్లిపాలు ఇవ్వకపోవడం వలన నీళ్ల విరోచనాలు నిమోనియా శ్వాసకోశ వ్యాధులు జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తల్లికి జరిగే లాభాలు తల్లి పాలు ఇవ్వడం వలన రూముకి ఆన్సర్ నివారించవచ్చని అండాశయ క్యాన్సర్ నివారించవచ్చని షుగర్ బాధిన పడకుండా ఉంటారని తల్లులకు తెలియజేశారు. తల్లిపాల యొక్క సంస్కృతిని తల్లికి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని ఒక తల్లి తన బిడ్డకు ఇవ్వవలసిన మొదటి కానుక తల్లిపాలు మాత్రమే. ఆరు నెలల వరకు తల్లి పాలు కొనసాగిస్తూ ఆరు నెలలు దాటిన తర్వాత అనుబంధాహారం ఇంటి లోపల తయారు చేసి పెట్టి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించవలనని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మమత, హెల్త్ సూపర్వైజర్ ద్వారక, ఏఎన్ఎం రజిత, అంగన్వాడీ టీచర్స్ సరోజన, హరిప్రియ, అనంతలక్ష్మి, విజయ, గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## రైతులు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్.డి.ఓ. కు వినతిపత్రం



జనగామ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

టీ పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జనగామ పట్టణం, మండలంలో రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జనగామ ఆర్.డి.ఓ. కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. జనగామ పట్టణంలోని డ్రైనేజీలు రోడ్లు నీళ్లు నిలిచి ప్రజల రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పట్టణంలో పలు వార్డులలో సరైన నాణ్యతలేని కారణంగా పలు రోడ్లు డ్రైనేజిలు దెబ్బ తిన్నాయని, తక్షణమే పట్టణంలోని వర్షంలో దెబ్బతిన్న రోడ్లను డ్రైనేజిలను మరమ్మత్తులు చేపట్టాలని, జనగామ మండలంలోని పలు గ్రామాలలో భారీ వర్షం కారణంగా చెరువులు తెగిపోయి వరద నీరు వరి పత్తి పొలాలలో రావడం వల్ల రైతులకు తీవ్ర నష్టం ఆర్థికంగా తీవ్రనష్టం జరిగిందని, వెంటనే అధికారులు పర్యవేక్షించి రైతులకు తగు న్యాయం చేయాలని జనగామ ఆర్డీవో కార్యాలయంలో ఏ.వో. కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జనగామ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జనగామ మండలం అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ చింతకింది మల్లేష్, జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ మాజీద్, జనగామ పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ట కృష్ణ, రంగు రవి, రఘు ఠాకుర్, కొండ శ్రీను, పట్టణ ఉపాధ్యక్షులు సుల్తాన్ గోవింద్ రెడ్డి, జనగామ పట్టణ అధికార ప్రతినిధి వేముల మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి నోముల రాజు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సౌద మహేష్, బాల్నే నరేష్, ఎండీ ఫయాజ్, వెంకన్న, చంద్రమౌళి పాల్గొన్నారు.

## బీడీ టెకేదార్ లకు జీవన భృతి ప్రకటన

### - హర్షం వ్యక్తం చేస్తు సీఎం కేసిఆర్, ఎమ్మెల్సీ కవితక్క

### - ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చిత్ర పటాలకు పాలాభిషేకం



జగిత్యాల ఆగస్ట్ 01 (ప్రజామంటలు)

టెకేదార్ లకు ప్రతి నెల జీవన భృతి ఇస్తున్నట్లు నిన్న జరిగిన కేబినెట్ లో ఆమోదం తెల్పిన సందర్భంగా టేకేదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో తహసిల్ చౌరస్తాలో బీడీ టెకేదార్ ల ఆధ్వర్యంలో బీడీ టేకేదార్ లకు జీవన భృతి ప్రకటించినందుకు కెసిఆర్ కి దన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... బీడీ కార్మికులకు, బీడీ టెకేదార్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలను కేసిఆర్ కడుపులో పెట్టుకొని చూసుకుంటారని అన్నారు. ఉద్యమంతో సాధించిన తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పలాలు అందాలనే ముఖ్యమంత్రి తపన అని అన్నారు. దేశంలో 17 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు, బీడీ టెకేదార్ లు ఉన్న ఎక్కడా పెన్షన్ ఇవ్వడం లేదని ముఖ్యమంత్రి కేసిఆర్ కి అండగా ఉండాలని కోరారు.

# విపత్తు నిర్వహణ తక్షణ అవసరం..!

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్టీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్ధపడాలి. అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విపత్తులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం





"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## దూరవాణి ఆవిష్కర్త గ్రాహంబెల్

# ఆగస్టు 2... గ్రాహం బెల్ వర్ధంతి



వినికిడి గురించి మానవాళికి ప్రచారం కలిగించడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ టెలిఫోన్ ను కనుగొన్న గ్రాహంబెల్ జన్మదినాన్ని ప్రపంచ వినికిడి దినోత్సవంగా జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007, 3న ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. 2016కు ముందు దీనిని అంతర్జాతీయ చెవి సంరక్షణ దినోత్సవం అని పిలిచే వారు. ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన అంధత్వం, చెవుడు నివారణ కార్యాలయం ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. నేడు మనం వాడుతున్న ఫోన్లకు మాతృక అయిన "టెలిఫోన్" అనేదాన్ని కనిపెట్టింది అమెరికాకు చెందిన "అలెగ్జాండర్ గ్రాహంబెల్" అని మనలో చాలామందికి తెలిసే ఉంటుంది. టెలీ ఫోను అంటే... టెలీ అనగా దూర,ఫోను అంటే వాణి... దూరవాణి అని అర్థం. ఇది సాధారణంగా ఇద్దరు, మరికొన్ని సమయాలలో ముగ్గురు లేదా అం తకంటే ఎక్కువ మంది సంభాషించు కునేందుకు ఉపయోగిస్తుంటారన్న సంగతి మనకు తెలిసిందే. అలెగ్జాండర్ గ్రాహంబెల్ స్కాట్లాండులోని ఎడిన్‌బర్గ్ అనే ప్రాంతంలో మార్చి 3, 1847వ సంవత్సరంలో జన్మించాడు. ఆయన తండ్రి పేరు అలెగ్జాండర్ మెల్‌విల్లే బెల్ (ప్రొఫెసర్) కాగా, తల్లి పేరు ఎలిజా గ్రేస్. గ్రాహంబెల్. చిన్న వయసు నుంచే సహజంగానే అనేక విషయాల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉ ండేది. ముఖ్యంగా గ్రాహంబెల్ కు ఆ రోజుల్లోనే పరిశీలనా శక్తి అధికంగా ఉండేది. తన పక్కింట్లో నివాసముండే తన స్నేహితుడు బెన్ హెర్డ్‌మెన్ సహాయంతో గ్రాహంబెల్ 12 ఏళ్ల ప్రాయంలోనే "ఇన్వెంట్" అనే పేరుతో చిన్న వర్క్‌షాప్‌ను నిర్వహించాడు.
తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్చారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వని శాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు.
బెల్‌లోని విజ్ఞాన తృష్ణకు తల్లి చెవిటితనం కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. ఆపై ఎడింబరో విశ్వ విద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం' (వోకల్ ఫిజియాలజీ)లో ప్రొఫెసర్‌గా చేరాడు. భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరిశోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద పరికరాలను రూపొందించాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోన్‌ను కనిపెట్ట గలిగాడు.
ఇలా కనిపెట్టినదే టెలీఫోను. దీనిని 1876 రూపొందించిన గ్రాహంబెల్ మొదటిసారిగా ఉపయోగిస్తూ, పక్కగదిలో ఉన్న వాట్సన్‌తో మాట్లాడారు. దీనిపై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది.
గ్రహంబెల్ ను చాలామంది టెలిఫోన్ ఆవిష్కర్తగా గుర్తుంచుకున్నా ఆయన వివిధ రంగాలలో ఆసక్తిని కనబరచాడు. ఆప్టికల్ టెలి కమ్యూనికేషన్స్, హైడ్రోఫాయిల్స్, ఏరోనాటిక్స్ రంగాల్లో కూడా అనేక ఆవిష్కరణలు చేశాడు. నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వ్యవస్థాపకుల్లో గ్రాహంబెల్ కూడా అయన ఒకరు. 1880 వ సంవత్సరంలో టెలిఫోన్ ఆవిష్కరణకు గాను ఫ్రెంచి ప్రభుత్వం ప్రధానం చేసే వోల్టా పురస్కారాన్ని గెలుచుకున్నాడు.
దీని విలువ 50,000 ఫ్రాంకులు ( సుమారు 10,000 డాలర్లు). తన జీవిత కాలమంతా రకరకాల పరిశోధనలతో గడిపిన గ్రాహంబెల్ తన 75 సంవత్సరాల వయసులో చక్కెర వ్యాధికి గురయ్యాడు. ఈ వ్యాధి కారణంగానే 1922 ఆగస్టు 2వ తేదీన మరణించాడు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

## ప్రైవేట్ గురువుల శ్రమ దోపిడీ

# ఆర్థిక దోపిడి ఇంకెన్నాళ్ళు?

ప్రైవేట్ గురువుల పరిస్థితి దినదిన గండంగా మారింది. యాజమాన్యాలు అందిన. కాడికి దోచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను పిండుకుంటూ ప్రైవేట్ టీచర్లకు అన్యాయం చేస్తున్నారు. ఆర్థిక.శ్రమ దోపిడికి యదేచ్ఛగా పాల్పడుతున్నాయి. సకాలంలో జీతాలు చెల్లించకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు శ్రమ దోపిడీకి పాల్పడుతుంది. పేరెంట్స్ జేబులు పిండి 12 నెలల ఫీజు వసూలు చేసి టీచర్లకు మాత్రం పది నెలల జీతాలను మాత్రమే ఇస్తున్నాయి. ఇది అన్యాయం. దోపిడీ కాదా?? తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రైవేటు గురువులు దోపిడి అంతా ఇంతా కాదు. ప్రైవేట్ యాజమాన్యాలు తమ ఆస్తులను పెంచుకుంటూ ప్రైవేటు గురువులు మాత్రం దోపిడికిచేస్తున్నారు. భద్రత లేని ఉద్యోగంతో దినదిన భయంగా గురువులు జీవితాన్ని వెల్లడిస్తున్నారు.
వేతనాలు సరిగ్గా ఇవ్వకుండా అడ్డమైన శ్రమ దోపిడీకి ఆర్థిక దోపిడీకి పాల్పడుతూ యజమాన్యాలు గురువులను ఎంతో మానసిక వేదనకు గురి చేస్తున్నారు. ఈ విద్య సంవత్సరం ప్రారంభమై నెల గడిచిన ఇంకా జూన్ వేతనం ఇవ్వలేదు. గురువుల నెల 5వ తేదీన వేతనాలు బ్యాంకు అకౌంట్ ద్వారా చెల్లించండి. గురువులకు మీ ద్వారా రావల సిన న్యాయమైన హక్కులను వారికీ కల్పించండి ఆ తర్వాత ప్రభుత్వాన్ని ప్రశ్నించండి. పూటకో మాటలు చెప్పి పేరెంట్స్ దగ్గర ఫీజు వసూలు చేసినట్లు కాదు. ఇప్పటికే బుక్స్ పేరుతో, అడ్మిషన్స్ పేరుతో పేరెంట్స్ ని ఆర్థికంగా బాగానే దోపిడీ చేశారు. కానీ ప్రైవేట్ గురువులకు వేతనాలు ఇవ్వడానికియాజమాన్యానికి మనసు రాదు. ఈ విషయా లన్నీ ఇటు పేరెంట్స్ కావొచ్చు గురువులు కావొచ్చు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే జిల్లాలో ఎన్నో కొత్త విద్యాసంస్థలు పుట్టుకొస్తున్నాయ్ రాత్రికి రాత్రి క్యాంపస్ మార్చడం పర్మిషన్ లేకుండా విద్యాసంస్థలు నడపడం తక్కువ జీతం ఇచ్చి అన్ ట్రైనీడ్ వారిని తీసుకోవడం, అర్థంతరంగా గురువులను మధ్యలోనే తొలగించడం లాంటి ఎన్నో అక్రమాలు చేస్తున్నారు. యాజమాన్యాలు డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తాం అని చెప్పే కళ్ళబొల్లి మాటలు గారడీ మాటలు మాట్లాడేముందు గురువులకు రావాల్సిన సమ్మర్ సాలరీ, పిల్లల దగ్గర




12 నెలలు పూర్తి ఫీజు వసూలు చేసి గురువులకు మాత్రం 10నెలల వేతనమే అన్యాయం కాదా??. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు కార్పొరేట్ విద్యా సంస్థలు వ్యాపారం గా మార్చి. ప్రైవేట్ ఉపాధ్యాయులను నిలువు దోపిడి. పాల్పడి తమ అక్రమ విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.
సరైన గదులుగానీ.అర్హులైన ఉపాధ్యాయులు మౌలిక సదుపాయాలు కానీ లేకుండానే విద్యాశాఖ అధికారులకు లక్షల్లో లంచాలు పుచ్చు కొనిఅక్రమంగా ప్రైవేట్ విద్యా సంస్థలు తమ పర్మిషన్లు పొందుతున్నాయి. సర్కారు విద్యాసంస్థల్ని జిల్లాల విద్యాశాఖ అధికారులే నిర్వీర్యం చేస్తూ అడ్డగోలుగా ప్రైవేట్ విద్యా సంస్థలకు అడిగిందే తడవుగా పరిమిషన్ ఇస్తున్నారు .తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ ఈ అడ్డుకట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది అలాగే ప్రైవేటు ఉపాధ్యాయులకు ప్రతినెల ఐదో తేదీలోగా వేతనాలు చూడాలి అలాగే ప్రతి సంవత్సరం ప్రైవేట్ విద్యా సంస్థల గురువులకు వేతనాలను కూడా పెంచాలి ప్రావిడెంట్ ఫండ్ కూడా పునరుద్ధరించాలి విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ సంస్థలపై తరచూదాడులునిర్వహించాలి. ప్రభుత్వ నిబంధనలు కష్టంగా కచ్చితంగా అమలు చేసేటట్టుగా చూడాలి

-రావుల రాజేశం లెక్చరర్. కరీంనగర్ 7780185674

# ఉగ్రస్వరూపిణి ప్రత్యంగిరాదేవి..

అమ్మవారి అవతారాలలో ప్రత్యంగిరాదేవి అవతారం చాలా ఉగ్రస్వరూపం. ఆమె సింహముఖంతో ఉంటుంది. ప్రత్యంగిరా మాతను అమ్మవారి సప్తమాతృకలు అంటే ఏడు అవతారాలలో ఒకటిగా భావిస్తారు.మన మంత్రాలకు మూలమైన అధర్వణ వేదానికి కూడా ప్రత్యంగిరా మాతను అధి పతిగా భావిస్తారు. అందుకే ఆమెను అధర్వణ భద్రకాళి అని కూడా పిలుస్తారు. పూర్వం హిరణ్య కశిపుడిని చంపేందుకు, విష్ణువు నరసింహ స్వామిగా అవతరించి, హిరణ్యకశిపుడిని తన గోళ్లతో చీల్చి చెండాడి సంహరించిన తర్వాత కూడా నరసింహ స్వామి ఉగ్రరూపం చల్లారలేదట. దాంతో బ్రహ్మాది దేవతల కోరిక మీద శివుడు, శరభేశ్వ రుడనే అవతారంలో నరసింహస్వామిని ఎదిరించి ఓడించి. ఆయన కోపాన్ని తగ్గించి, అవతార సమాప్తి చేశాడు. ఆ సమయంలో అమ్మవారు– శూలిని, మహాప్రత్యంగిర అనే రెండు రూపాలు ధరించి శరభేశ్వరుడికి రెండు రెక్కలుగా నిలిచింది. ఈ అమ్మవారిని మొదటగా ప్రత్యంగిరా, అంగీరసుడు అనే ఇద్దరు రుషులు దర్శించి స్తుతించారట.




అందు కనే ఆ రుషులిద్దరి గుర్తుగా ఈమెను ప్రత్యంగిరా అని పిలుస్తుంటారు. ప్రత్యంగిరా అంటే ఎదురు తిరిగే దేవత అన్న అర్థం కూడా ఉంది. ఎవరైతే మనకి హాని తలపెడతారో వారికే తిరిగి హాని తలపెడుతుంది కాబట్టి ఆ పేరు వచ్చిందంటారు. అందుకే దుష్టశక్తులు పీడిస్తు న్నాయని భయపడుతున్నవారు, చేతబడి జరిగిందనే అనుమానం ఉన్నవారు ఈ అమ్మ వారిని పూజిస్తే ఎలాంటి తంత్రమైనా మన మీద పనిచేయదు. ప్రత్యంగిరాదేవికి మరో ప్రత్యేకత కూడా ఉంది. అదే నికుంబల హోమం. ఈ హోమా న్ని చేసిన వాళ్లు ఎంతటి విజయాన్నయినా అందుకుంటారట. అందుకనే రావణాసురుడి కొడుకు ఇంద్రజిత్తు ఈ హోమాన్ని చేసేందుకు ప్రయత్నించినట్లు రామాయణంలో పేర్కొన్నారు. ఆ హోమాన్ని ఆపేందుకు సాక్షాత్తు హనుమంతుడే దిగిరావలసి వచ్చింది.

తమిళనాడు, తంజావూరు జిల్లాలోని అయ్యావడి ఊరిలో ఉన్న ప్రత్యంగిరా దేవి ఆలయంలో ఇప్పటికీ ప్రతి అమావాస్యలోనూ ఈ హోమం చేస్తారు.హోమానికి పళ్లు, కాయగూరలు, పట్టుచీరలు, ఎండుమిర్చి లాంటి 108 రకాల వస్తువులను ఉపయోగిస్తారు.హోమంలో ఎండుమిర్చి వేసినా, దాని ఘాటు చుట్టుపక్కల వారికి తెలియ కపోవడం అమ్మవారి మహిమ. ప్రత్యంగిరాదేవి సింహ ముఖంతో ఉంటుంది కాబట్టి, ఆమెకు నారసింహ అన్న పేరు కూడా ఉంది. శని ప్రభావంతో బాధ పడుతున్నవారు, శత్రు నాశనం కోరుకునేవారు, కోర్టు కేసులలో ఇరుక్కున్నవారు, వ్యాపారంలో నష్టాలు వస్తున్నవారు. ఈ అమ్మవారిని పూజిస్తే వెంటనే ఫలి తంవస్తుందని చెబుతారు. అయితే ప్రత్యంగిరాదేవి చాలా ఉగ్ర స్వరూ పిణి. ఆమెని పూజించేట ప్పుడు మద్యపానం చేయడం, మాంసాహా రం తిన డంలాంటి పనులు చేయ కూడదు. వీలైనంతవరకు పెద్దలని సంప్రదించి, వారి సలహా మేరకు ప్రత్యంగిరాదేవిని పూజించాలి. శత్రుసంహారం,

దారి ద్ర్య నివారణ, ఆరోగ్యం కోసం ప్రత్యంగిరా దేవిని పూజిస్తారు. శనీశ్వరుడి శంఖం పేరు ప్రత్యం గిర. ఏలినాటి శని దోషంతో బాధపడేవారు ప్రత్యంగిరా దేవిని పూజిస్తే మంచిదని శాస్త్ర వచనం. సంతానం లేనివారు ఈ అమ్మవారిని ఆరాధిస్తే సంతానం కలుగుతుందని ప్రతీతి. రజోగుణ ప్రధాన దేవత కనుక ప్రత్యంగిరాదేవికి ఎండు మిరపకాయలు, తెల్ల ఆవాలు, నల్లఉప్పు, శొంఠి, సమిధల వంటి రాజద్రవ్యాలతో అదీ అమా వాస్యనాడు ప్రత్యేక అభిషేకాలూ హోమాలూ నిర్వహిస్తారు. ఘంటాకర్ణుడనే యక్షుడు ఈ అమ్మవారిని 'చంద్రఘంట' (నవ దుర్గలలో మూడో అవతారం) రూపాన ఆరాధించి ఆ శక్తిని కర్ణాభర ణంగా ధరించాడట. ఇలా తనను పూజించిన ఎందరో పురాణ పురుష లను అన్నివిధాలా కాపాడి రక్షించిన దేవత ప్రత్యంగిరాదేవి. రూపం ఉగ్రంగా ఉన్నా ప్రత్యక్షంగానే కాదు పరోక్షంగానూ ఈ తల్లి తనను పూజించేవారిని కాచి కాపాడుతుంది. దుష్టులకు, ఇతరులకు హాని చేయాలను కునే వారికి ఉగ్రరూపిణి. వారు చేసే పాప కార్యాలను తిరిగి వారికే ఇస్తుంది. అలాగే మంచి వారికి వచ్చే కష్టాలను తొలగించే వరాలిచ్చే దేవత. నిత్యం లలితాసహస్రనామం చదివే వారిని దుష్టగ్రహ పీడల నుంచి కాపాడేది ప్రత్యంగిరా దేవేనని పురాణ వచనం.

# మానవ ప్రయత్నం...

సింగన్న, రంగన్న మంచి మిత్రులు. ఇద్దరూ కలిసి పదెకరాల భూమిని కౌలుకు తీసుకుని వరి పంటను పండించాలని సంకల్పించారు.
సింగన్న దుక్కి దున్నిన దగ్గర నుండి నారు నాటడం, చివరకు పంట చేతికి వచ్చేంత వరకు ఆరుగాలాలు కష్టపడి పొలం పని చేశాడు. రంగన్న ఏ పనీ చేయకుండా ప్రతిరోజూ గుడికి వెళ్ళి మంచి పంట పండాలని దేవుని ప్రార్థించాడు.
పంట విపరీతంగా పండింది. ఆ సమయంలో సింగన్న వద్దకు వెళ్ళాడు రంగన్న. "మిత్రమా! నేను ప్రతిరోజూ దేవుని ప్రార్థించాను. నా మొర ఆలకించిన దేవుడు మనకు విపరీతంగా ఫలసాయాన్ని ఇచ్చాడు.కాబట్టి ఇందులో సగం వాటా నాకు కావాలి' అని అడిగాడు.
"అదెలా కుదురుతుంది మిత్రమా! ఆరుగాలాలు పొలంలో పనిచేసింది నేను. అందువల్ల మూడు వంతులు నేను తీసుకుని, ఒకవంతు పంటను నీకు ఇస్తాను" అన్నాడు సింగన్న.
వాదన పెరిగి ఇద్దరూ గ్రామ పెద్ద వద్దకు న్యాయం కోసం వెళ్ళారు. గ్రామ పెద్ద కిలో గోధుమలు, కిలో బియ్యం కలిపిన రెండు మూటలను తెప్పించి చెరో మూట ఇచ్చాడు.
"మీరిద్దరు ఈ మూటలను తీసుకుని వెళ్ళి గోధుమలు, బియ్యాన్ని వేరు చేసి రేపు తీసుకుని వచ్చి నాకు చూపించండి" అన్నాడు గ్రామ పెద్ద.
సింగన్న ఇంటికి వెళ్ళి రెంటినీ వేరు చేసి విడివిడిగా మూట కట్టాడు.



రంగన్నకిచ్చిన మూటను అతను గుడికి తీసుకుని వెళ్ళి "దేవుడా! ఈ మూటలోని గోధుమలను, బియ్యాన్ని వేరుచేయి" అని ప్రార్థించాడు. మరుసటిరోజు ఇద్దరూ తమ మూటలను పంచాయితీకి తీసుకుని వచ్చారు. గ్రామపెద్ద మాట్లాడుతూ "చూశావా రంగన్న! నువ్వు మానవ ప్రయత్నం చేయకుండా కేవలం దేవుడినే నమ్మడం వల్ల నీకిచ్చినవి వేరు చేయలేకపోయావు. సింగన్న తాను పొలంలో కష్టపడి పనిచేసి మానవ ప్రయత్న చేసిన పిదప దైవంపై భారం వేశాడు. కాబట్టి కష్టపడిన వాడికే ఎక్కువ వాటా దక్కడం న్యాయం" అని తీర్పు ఇచ్చాడు.రంగన్న సిగ్గుతో తలదించుకుని ఆరోజు నుండి ప్రతి విషయానికి దేవునిపై భారం వేయకుండా తాను కూడా పొలంలో కష్టపడి పనిచేయడం ప్రారంభించాడు.

షేక్ అబ్దుల్ హకీం జాని,
తెనాలి.9949429827

# రాష్ట్రంలో రాజుల పాలన సాగుతోంది

- దొర గారికి దయ పుడితేనే పనులు జరుగుతాయి
- యూనియన్లు రద్దు చేసి కార్మికులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాశారు
- ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటనలకు, అమలుకు పొంతన లేదు - ప్రభుత్వంలో ఆర్ టీ సీ విలీనాన్ని స్వాగతిస్తున్నాం
- ఆర్టీసీ కార్మికులు ఉద్యోగంలో చేరినప్పటి నుండి సర్వీస్ పరిగణలోకి తీసుకోవాలి
- ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరించాలి - పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల ఆగస్ట్ 01 (ప్రజామంటలు)**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళ వారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.జగిత్యాల జిల్లా పాల ఉత్పత్తి దారులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. పాల ఉత్పత్తి దారులను ప్రోత్సహించాలని ప్రతి లీటర్ కు రు.4 కల్పించాలని ప్రకటన కూడా చేశారు. నాలుగున్నర ఏళ్లలో ఇంతవరకు ప్రోత్సాహకం ఇవ్వలేదు. గతంలో మండలిలో ప్రతి చర్చలో ఈ అంశాన్ని లేవనెత్తి ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్ళాను. మంత్రులు చర్యలు తీసుకుంటామని చెప్పడం తప్ప ఇప్పటివరకు అమలు చేయడం లేదు. కరీంనగర్ పాల ఉత్పత్తి దారుల సంఘం ఆస్తులు అన్ని ప్రభుత్వానివే. ఉమ్మడి రాష్ట్రంలో విజయ డైరీ కి ఇస్తే, కరీంనగర్ పాల డైరీ పేరిట ఆస్తులు మార్చుకున్నారు. రైతులకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడంలో చొరవ చూపడం లేదు. రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ తో ప్రోత్సాహం చెల్లించాలని దృష్టికి తీసుకెళ్లాను. ప్రభుత్వం స్పందించి పాల ఉత్పత్తి దారులకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాలు చెల్లించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతు బందు పెట్టుబడి కోసం ఉపయోగపడుతుందని భావిస్తే, ఆరు ఎకరాలు మించి ఎవరికి రైతు బందు రాలేదు.పంట రాయితీ కనుమరుగు అయింది. ఉమ్మడి రాష్ట్రంలో దళితులకు భూములు పంపిణీ చేశామనని గుర్తు చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామన్న హామీ మొదటి సంవత్సరంలో కనుమరుగు అయింది. మూడేళ్లలో కేవలం 2021-22 లో కేవలం 100 మందికి దళిత బంధు ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రకటనలకు, అమలుకు పొంతన లేదు. బీసీ బంధు అన్నారు. బీసీ యాక్షన్ ప్లాన్ అమలు చేయని ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. బీసీ బంధు జూలై 15 నుండి అమలు చేస్తామన్నారు. ఇప్పటివరకు నిధులు విడుదల చేయలేదు. మైనారిటీలకు లక్ష రూపాయల పథకంలో రు. 80, 000 రాయితీ కోసం లబ్ధి ఎంపిక చేసి, ఇప్పటి వరకు ఇవ్వలేదు. మరోసారి మైనారిటీలకు లక్ష రూపాయలు ఇస్తామని తెర పైకి తీసుకు వచ్చారు. డబుల్ బెడ్రూం కథ ముగిసింది. 2022-23 లో ప్రతి నియోజక వర్గం లో 3 వేల ఇళ్లు కట్టిస్తామని బడ్జెట్ లో రు.12,000 కోట్లకు ఆమోదం పొంది, శాసన సభ, శాసన మండలి సైతం. ఆమోదం పొందింది. 2023-24 లో మరోసారి అరిగిపోయిన గ్రామ్ ఫోన్ లాగా మరోసారి నియోజక వర్గానికి 3 వేల ఇళ్లు కట్టిస్తామని చెప్పారు..ప్రభుత్వంలో ఆర్ టీ సీ ని విలీనం చేయడాన్ని స్వాగతిస్తున్నాం. ఆర్ టీ సీ ఉద్యోగులకు పే స్కేల్ కల్పించడం, కార్మికుల శ్రేయస్సు ముఖ్యం. సర్వీస్ క్రమబద్ధీకరణ ఉద్యోగంలో చేరినప్పటి నుండి సర్వీస్ ను పరిగణలోకి తీసుకోవాలి. ఉద్యోగులు సర్వీస్ లో జాయిన్ అయినప్పటి నుండి సర్వీస్ పరిగణలోకి తీసుకొని పే స్కేల్ నిర్ధారణ చేయాలి. అర్హతకు అనుగుణంగా జూనియర్ అసిస్టంట్లుగా ఉద్యోగం కల్పించాలి. నిబంధనలకు అనుగుణంగా పే స్కేల్ అమలు చేయాలి.

**ఆర్ టీ సీ శ్రామికులకు రికార్డ్ అసిస్టంట్ గా నైనా తీసుకోవాలి..**

రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రధానమైనవని, పదవి విరమణ తర్వాత బెనిఫిట్స్ కల్పించాలని అన్నారు. ఆర్ టీ సీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్ చెల్లించేలా సర్వీస్ పరిగణలోకి తీసుకోవాలి. 2020 నుండి పదవి విరమణ పొందిన ఆర్ టీ సీ ఉద్యోగులకు ఇప్పటి వరకు ఫైనల్ సెటిల్మెంట్ లేదు. ఆర్ టీ సీ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ నిధులు ఏమయ్యాయో ఇప్పటి వరకు తెలియదు. కేంద్ర ప్రభుత్వం పెన్షన్ స్కీం అమలుకు రాష్ట్రాలకు స్వేచ్ఛనిచ్చిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరించాలి. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను ఛత్తీస్ ఘడ్ లో అమలు చేస్తున్నామని గుర్తు చేశారు.

**ఆర్ టీ సీ కార్మికులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ వర్తింపజేయాలి...**

రాష్ట్ర ఉద్యమ కాలం నుండి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని డిమాండ్ ఉందని గుర్తు చేశారు. కార్మికులకు యూనియన్ ఏర్పాటు రాజ్యాంగం కల్పించిన హక్కు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు కెసిఆర్ ఆర్ టీ సీ కార్మికులు హక్కుల సాధన కోసం ఉద్యమిస్తే వారి యూనియన్ రద్దు చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ఉద్యమం చేయవద్దని, కార్మికులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం కాలరాశారు. కెసిఆర్ దొరగారి దయ పుడితేనే పనులు జరుగుతాయనడానికి ఆర్ టీ సీ కార్మికులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యమం నిదర్శనం. ఉద్యమ నాయకుడిగా ఆర్ టీ సీ కార్మికుల సంఘాలను రద్దు చేసే ఆలోచన ఎలా వచ్చింది అని నిలదీశారు. కార్మికులు క్రెడిట్ కో ఆపరేటివ్ లో జమ చేసుకున్న నిధులు వారి ఖాతాలకు జమ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేసి, ఆర్ టీ సీ ఉద్యోగులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ క ల్లేపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్ పాషా, చందా రాధా కిషన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర రమేష్ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు,మొగిలి, కొయ్యడ మహిపాల్, జలందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిశేకం





**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)**

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమీక్ష సమావేశంలో టిఎస్ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ... టిఎస్ఆర్టిసి కార్మికులందరినీ ఇకనుండి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించబడతారని కీలకమైన నిర్ణయాన్ని తీసుకోవడం పట్ల కోరుట్ల డిపో ఉద్యోగులందరూ డిపో గేట్ లో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి టపాసులు పేల్చడం జరిగింది అలాగే కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావును కూడా కలిసి శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. అలాగే ఉద్యోగులందరూ ముఖ్యమంత్రి గారు మా చిరకాల వాంఛను నెరవేర్చి మా కార్మిక కుటుంబాలలో పండగ వాతావరణంను నిలిపి మా హృదయాలలో చిరకాలంగా నిలిచిపోయారని చాలా సంబరపడి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి, మెకానికల్ ఫోర్ మెన్ తిరుపతి, అసిస్టెంట్ మేనేజర్ జి.పి. సింగ్ నాయక్, ట్రాఫిక్ సూపర్డెంట్ రమేష్, ఆఫీస్ సూపర్డెంట్ గంగారాం, హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

## హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**భీమదేవరపల్లి ఆగస్ట్ 01 (ప్రజామంటలు)**

మండలం పరిధిలోని పలు గ్రామాలకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 7 లక్షల 75 వేల రూపాయల విలువ గల చెక్కులను 27 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సతీష్ కుమార్ అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్నహస్తం లా ఉపయోగపడుతుందని, నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందని, వ్యాధి బారిన పడి, చికిత్సకు నోచుకోలేని నిరుపేదల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల ఆరోగ్యానికి భరోసాగా ఉంటున్నదని ఎంతో మంది పేద ప్రజలు ఈ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిపొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవీందర్, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలి



**ధర్మపురి ఆగస్ట్ 01 (ప్రజామంటలు)**

ప్రభుత్వం వర్క్ అడ్జస్ట్మెంట్లు ఆపి రేషనలైజేషన్ చేసి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, పిఆర్సి కమిషన్ వెంటనే వేసి, మధ్యంతర భృతిని ప్రకటించాలని పిఆర్ టియుఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. పిఆర్ టియుఎస్ సభ్యత్వ నమోదు వారోత్సవాలలో భాగంగా మంగళ వారం ధర్మపురి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజేందర్ రెడ్డి, దత్తాద్రి ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తిమ్మాపూర్ లో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ.... 2003 సిపిఎస్ ఉపాధ్యాయులకు ఓపిఎస్ సాధించే వరకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ హెచ్ ఎస్ కార్డు కూడా త్వరలో ఇంప్లిమెంట్ అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. పీఈటీ పండిట్ పోస్టులు అప్ గ్రేడేషన్, ట్రాన్స్ఫర్స్ ప్రమోషన్స్, 317 జీవో ద్వారా ఇబ్బంది పడ్డ ఉపాధ్యాయుల సమస్యలను సాధిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలిచాల సత్యరాజ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మచ్చ రాజశేఖర్, సీనియర్ నాయకులు కస్తూరి వేణుగోపాల్ పాల్గొన్నారు.



రాయికల్ ఏఎంసి చైర్మెన్ గా మారంపల్లి రాణి సాయికుమార్ నూతనంగా భాద్యతలను చేపట్టగా భాధ్యతల స్వీకార కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు, ఎంపీపీ సంధ్య రాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, పాక్స్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మెన్ బార్కం మల్లేశం, కౌన్సిలర్ లు, సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆటో డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించాలి



**భీమదేవరపల్లి ఆగస్ట్ 01 (ప్రజామంటలు)**

అసంఘటిత రంగంలో ఉన్న ఆటో డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఆటో కార్మికుల బతుకులు దయనీయ స్థితిలో కొనసాగుతున్నాయని తాళ్ళపల్లి మధుకర్ అన్నారు. ములకనూరు లో మంగళవారం ఆటో కార్మికులకు సంఘీభావం తెలియజేశారు. పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో ఆటో కార్మికులు సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లతో పాటు నిత్యవసర వస్తువుల పెరగడం ఆటో డ్రైవర్లపై ఆర్థిక భారం పడుతుందని ఆటో యూనియన్ నాయకులు అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన సీఎం కేసీఆర్ పరిపాలనలో పల్లెలకు మహర్దశ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**భీమదేవరపల్లి ఆగస్టు 01 (ప్రజామంటలు)**

మండలంలోని నూతన గ్రామపంచాయతీ విశ్వనాథ కాలనీకి 20 లక్షల వ్యయంతో భవన నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పల్లె ప్రగతి ద్వారానే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని, కేసిఆర్ పరిపాలనలో పల్లెలకు మహర్దశ చేకూరనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవీందర్, గ్రామ సర్పంచ్ వల్లెపు అనిత రమేష్, ఎంపీటీసీ కొత్త కొండ లలితా నాగరాజు, మండల కో. ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాజా షరీఫోద్దీన్, మాజీ ఎంపీపీ సంఘ సంపత్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్, ఎంపీటీసీలు అప్పని పద్మ, సాతురి రమా అంజనేయులు, గూడ రాజ్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక శ్రావణ మాసం సందర్భంగా అమ్మవార్లకు అధికమాస వాయినాలు



**జనగామ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)**

జనగామ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ నాగేశ్వర శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం వైశ్య భవన్ లో దేవాలయ పూజారి శ్రీ యల్లంబట్ల ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో అధిక శావణ మాసం సందర్భంగా అమ్మవార్లకు అధికమాస వాయినాలు చేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతాకు 33 రకాలు, శ్రీ పార్వతి అమ్మవారికి 33 రకాలు, శ్రీ సీతాదేవి అమ్మవారికి 33 రకాలు, మొత్తం 99 రకాల అధికమాస వాయనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొదటగా పెద్ద ఎత్తున మహిళలచే ఊరేగింపుగా దేవాలయం కు చేరుకున్నారు. తదుపరి పారాయణం అమ్మవార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమలు మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున ప్రారంభించగా తదుపరి అమ్మవార్లకు అధిక శ్రావణమాస వాయనాలు ఇచ్చారు. 33 మంది అమ్మవార్లకు సువాసినీ పూజ చేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పజ్జూరి గోపయ్య, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, ప్రోగ్రాం నిర్వహణ ప్రతినిధులు తడకమల్ల నరసింహారావు, తడక మల్ల సుజాత, అయిత శ్రీనివాస్, పూజారులు అవ్వరు ప్రసాదు, త్రిపురారి ఈశ్వర్, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో డ్రైడే



**హుజురాబాద్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)**

హుజురాబాద్ పురపాలక సంఘ పరిధిలోని 16వ వార్డు నందు చైర్పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో మంగళవారం రోజున డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... వినియోగంలో లేని కూలర్ల యందు డ్రమ్ముల యందు ఇంటి చుట్టుపక్కల ఖాళీ కొబ్బరి బొండాలలో నీటిని నిలువ ఉండకుండా చూసుకోవాలని ఆమె కోరారు. నీటి నిలువ వలన దోమల లార్వాలు అభివృద్ధి చెంది ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలు డెంగ్యూ మలేరియా జ్వరాలు తలెత్తే అవకాశము ఉన్నందున వాటిలో నీటిని నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనం లను గుర్తించి వాటిని కూలగొట్టాలని, ఇండ్ల యజమానులకు తెలుపాలని ప్రణాళిక విభాగ సిబ్బందిని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమములో 16వ వార్డు కౌన్సిలర్ మారపెల్లి సుశీల, కమిషనర్ సల్వాది సమ్మయ్య, ఇన్ చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, ఎన్. అశ్వినీ గాంధీ, సానిటరీ జవాన్ రోంటాల సుధీర్, బస్తీ దవఖాన డాక్టర్ గరిమా, ఆశా వర్కర్లు, మెప్మా ఆర్ పి లు మరియు పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# గొల్ల కురుమల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవజడ్పీటిసి జలంధర్



**గొల్లపల్లి ఆగస్ట్ 01 (ప్రజామంటలు)**

గొల్ల కురుమల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ప్రభుత్వం వినూత్న పథకాలను అమలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపుతుందని జెడ్పిటిసి గొస్కుల జలంధర్, ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు పేర్కొన్నారు. మంగళవారం గొల్లపల్లి మండలం ఆత్మకూరు గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన గొర్రెల దానా బస్తాలను గొర్రెల, మేకల పెంపకం దారులకు వారి పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజాసంక్షేమం, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తెలంగాణ సర్కార్ అహర్నిశలు పాటుపడుతుందన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా అలుపెరగకుండా శ్రమిస్తున్నారన్నారు.

# మొరం పోయించి రోడ్డు మరమ్మత్తు



**హుజురాబాద్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు)**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో భారీ వర్షాలకు మత్తడి పడి దారి పాడై పోయి రైతులు, సామాన్య ప్రజానీకం పోవడానికి ఇబ్బందులకు గురి కావడంతో విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి స్థానిక నాయకులు అధికారులతో కలిసి పరిశీలించి వెంటనే మొరం పోయించి రోడ్డు మరమ్మత్తు చేయించడం జరిగింది. అలాగే గ్రామంలో నిలిచిపోయిన పనులను అన్నింటినీ త్వరలో ప్రారంభిస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్, నాయకులు సురేందర్ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనిల్



**జగిత్యాల ఆగస్ట్ 01 (ప్రజామంటలు)**

జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా అనిల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ మహానగరపాలక సంస్థలో సూపరిండెట్ క్యాడర్లో విధులు నిర్వర్తిస్తున్న అనిల్ కు జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. బాధ్యతలు స్వీకరణకు ముందు అనిల్ జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, అదనపు కలెక్టర్ లు దివాకర, బిఎస్ లత లను మర్యాద పూర్వకంగా కలిశారు.

# కాలువలు ఇలా.. నీరు పారేదెలా?



కరీంనగర్:ధ్వంసమైన లైనింగ్.. గండ్లతో బలహీనపడిన చిన్నకట్టలు.. కాలువలో మొలిచిన చెట్లు.. నిర్మిత సామర్థ్యంలో కనీసం సగం నీరు ప్రవహించడం ఆయా గ్రామాల పరిధిలో కష్టమవుతోంది. జలవనరులు అధికంగా ఉన్న జిల్లాలో తూములు, అలుగులకు అనుబంధంగా ఏర్పాటైన చిన్ననీటి వనరుల విషయంలో నిధులు లేక నిర్లక్ష్యం కనిపిస్తోంది. అక్కడక్కడ ఉపాధి హామీ పథకంలో పిచ్చిమొక్కలను తొలగించి చిన్నపాటి పనులు జరిపించినా అవి ఉపయుక్తంగా మారలేదు. వర్షాకాలంలో వీటిలో పారాల్సిన నీళ్లని సమీప పొలాలతోపాటు ఇళ్ల మధ్యకు చేరిన సందర్భాలు జిల్లాలో ఉన్నాయి. ఈ తీరు మారాలంటే ఇప్పటికే గుర్తించిన పనులను ప్రాధాన్యం క్రమంగా చేపట్టాలి. కొత్త పనుల అంచనాకు తగినట్లుగా నిధుల ప్రతిపాదనలను మరోసారి పంపాలి. ఈ వేసవి పూర్తయ్యే లోపల ఉన్న ఈ మూడు నెలలను పనుల ప్రగతికి అనువైన కాలంగా మార్చుకోవాలి. ఇది హుజూరాబాద్ మోడల్ చెరువు నుంచి కిందనున్న పంట పొలాలకు నీళ్లను పారించే చిన్నకాలువ. కొన్నేళ్ల కిందటి నుంచి మరమ్మతు అంటే ఎరుగక ఇలా అధ్వానస్థితికి చేరింది. దీన్ని బాగు చేయాలనే విషయాన్ని మర్చిపోవడంతో కాలువ లోతు మట్టితో పూడుకుపోవడంతోపాటు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి రూపు కోల్పోతోంది. అన్నదాతలు పలుమార్లు విన్నవించుకున్నా.. నిధుల మంజూరు ఊసే లేక ఇబ్బంది తలెత్తుతోంది. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి జిల్లాలోని గంగాధర మండలం నారాయణపూర్, గంగాధర జలాశయాలకు నీళ్లను అందించే రెండు కాలువలు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. 22 కి.మీ మేర పైపుల ఏర్పాటుతోపాటు గ్రావిటీ కాలువల పనులు ఏళ్లతరబడి కొనసాగుతుండటంతో అసౌకర్యం ఏర్పడుతోంది. ఎల్ఎండీ జలాశయం నుంచి 1500 నుంచి 3 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తరలించే సామర్థ్యమున్న కాకతీయ కాలువల ఆధునికీకరణ ప్రక్రియ అటకెక్కింది. ఏడాది పొడవునా పలు జిల్లాలకు నీరందించే వీటిని బాగు చేయడానికి వందలాది కోట్ల రూపాయలు అవసరమని అంచనా వేశారు. కాకతీయ కాలువకు, చెరువులు, చెక్‌డ్యామ్‌లకు అనుబంధంగా మానకొండూర్, శంకరపట్నం, వీణవంక, హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, సైదాపూర్, చిగురుమామిడి, తిమ్మాపూర్‌ల పరిధిలోనే వందలాది కి.మీ మేర విస్తరించిన కాలువల చెంతన సిమెంట్ పనులే జరగక వ్యవస్థ దెబ్బతింటుంది. డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థతోపాటు తూములను చాలాచోట్ల బాగు చేయించాలి. చాలా ఊళ్లల్లో చివరి ఆయకట్టుకు నీరు అందడమనేది కష్టంగా మారుతోంది. పైగా సిమెంట్ లైనింగ్ ఉన్నవాటిలో పగుళ్లు, బుంగలు పడి సాగునీరంతా చాలాచోట్ల వృథా అవుతోంది. పలుచోట్ల ఇవి కుచించుకుపోయాయి.

# ఐటీ టవర్‌కు రూ. 40 కోట్లు మంజూరు



ఆదిలాబాద్ : ఆదిలాబాద్ పట్టణంలో ఐటీ టవర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే స్థల ఎంపిక పూర్తికాగా తాజాగా భవన సముదాయానికి నిధులు కేటాయించారు. నిర్మాణ బాధ్యతను తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ)కి అప్పగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. స్థానికంగానే ఉద్యోగ కల్పన కోసం ద్వితీయ శ్రేణి పట్టణాల్లోనూ ఐటీ సేవలు విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆసక్తి చూపుతున్న తరుణంలో ఉమ్మడి జిల్లాలోనే ఆదిలాబాద్‌లో మొదటగా ఈ ఐటీ టవర్ మంజూరైంది. ఇది స్థానిక నిరుద్యోగులకు ఊరట నివ్వనుంది. ఇప్పటికే బీడీఎన్‌టీ, ఎన్‌టీటీ రెండు ప్రైవేటు ఐటీ సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో 150 మంది ఇంజినీరింగ్ పట్టభద్రులతో కార్యాలయం కొనసాగుతోంది. స్థానికంగా ఉన్నవారికే ఇందులో ఉద్యోగాలు కల్పించారు. గతంలో ఐటీ మంత్రి కేటీఆర్ ఈ భవనాన్ని సందర్శించిన సమయంలో విద్యుత్తు, మరమ్మతులు, ఇతర సౌకర్యాల కోసం రూ. 1.50 కోట్లు విడుదల చేశారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు తాజాగా కొత్త భవన నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయి. జిల్లా కేంద్రంలోని బట్టిసావర్గాం శివారు పరిధిలోకి వచ్చే సర్వే నెం.72లో ఐటీ టవర్ నిర్మాణానికి మూడెకరాల స్థలం కేటాయించారు. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విక్రయించిన ప్లాట్లకు ఆనుకొనే ఈ స్థలం ఉంటుంది. మూడెకరాల విశాలమైన స్థలంలో 48,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. జి౦5 తరహాలో రూ.40 కోట్ల వ్యయంతో అన్ని హంగులతో ఈ భవనం రూపుదిద్దుకోనుంది. మూడు షిఫ్టుల వారీగా దాదాపు 2 వేల మంది వరకు పనిచేసే సామర్థ్యం ఉండేలా భవనం నిర్మించనున్నారు. వివిధ కంపెనీలను ఇక్కడ ఆహ్వానించేందుకు ఇది వరకే పట్టణంలో ఓ సమావేశాన్ని సైతం ఏర్పాటు చేశారు. స్థానికంగా పుట్టి పెరిగి ఇతర ఇతర దేశాల్లో ఐటీ కంపెనీలు నిర్వహిస్తున్న వారిని ఇక్కడికి ఆహ్వానిస్తున్నారు. సామర్థ్యం ఆధారంగా ఒక కంపెనీ 50 మందికి ఉద్యోగావకాశం కల్పిస్తే మరో కంపెనీ 100 వరకు ఉద్యోగాలు ఇస్తుంది. పది నుంచి 20 వరకు కంపెనీలు వస్తేనే లక్ష్యం పూర్తవుతుందని అంచనా. తద్వారా స్థానికంగా ఉన్న ఇంజినీరింగ్ పట్టభద్రులకు ఇక్కడే ఉద్యోగం చేసుకునే వెసులుబాటు లభిస్తుంది. స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పన కోసం కోరిన వెంటనే ఐటీ టవర్ మంజూరు చేసినందుకు మంత్రి కేటీఆర్‌కు ఎప్పటికి రుణపడి ఉంటాం. టవర్ నిర్మాణం ద్వారా ఐటీ రంగంలో యువతకు ఉజ్వల భవిష్యత్తు అందుతుంది.

# అనుమతి లేకుండా ఇష్టారీతిన బోర్ల తవ్వకాలు



నిర్మల్, : నీటి వనరులు ఉన్న జిల్లాలో మిగులు జలాలు పుష్కలంగా ఉన్నాయని అవసరానికి మించి వాడుతుండటం భవిష్యత్తు ప్రమాదాన్ని సూచిస్తోంది. పొదుపు చర్యలు చేపట్టక.. అను'మతి'లేకుండా ఇష్టారీతిన బోర్ల తవ్వకాలు చేపడ్తున్నారు. సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం.. పరుగెత్తే నీటిని ఆపడానికి అవసరమైన కృషి చేస్తున్నాం.. నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటాం.. వాల్టాచట్టాన్ని అమలు చేస్తున్నామంటూ పాలకులు, అధికారులు ప్రచారం చేస్తున్నా క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. జిల్లాలో 47 శాతం నీటిని వినియోగిస్తుండగా.. 53 శాతం మిగులు జలాలు ఉండటం సంతోషకరమైనా.. రోజురోజుకు వినియోగం పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో ఆర్నెళ్ల నుంచి ఒక్క బోరు తవ్వడానికి అనుమతి తీసుకోకుండా ప్రతి నిత్యం పదుల సంఖ్యలో బోర్ల తవ్వకాలతో పుడమి తల్లడిల్లుతోంది. పంట పొలాల్లో వేసే బోర్ల తవ్వకాలకు కచ్చితంగా అనుమతి తీసుకోవాలన్న నిబంధన ఉన్నా.. ఎక్కడా పాటించడం లేదు. ఒక బోరు తవ్వాలంటే ముందుగా సంబంధిత మండలాల తహసీల్దార్ల వద్ద అనుమతి తీసుకోవాలి. బోరు తవ్వకం ప్రాంతంలో నీరుందో లేదో తెలుసుకోవడానికి భూగర్భజల శాఖ అధికారులను సంప్రదించాలి. ఈ రెండు శాఖల అధికారుల అనుమతులు తీసుకున్న తర్వాత బోరు తవ్వాలి. జిల్లాలో ఇదెక్కడా అమలు కావడం లేదు. బోరు తవ్వకం కోసం ఒక్క దరఖాస్తు కూడా రాలేదని ఆ శాఖల అధికారులు తేల్చిచెప్పారు. జిల్లాలోని ముథోల్, భైంసా, లోకేశ్వరం, నిర్మల్ గ్రామీణ మండలాల్లో నీటి వినియోగం ఎక్కువగా జరుగుతున్నట్లు భూగర్భజలశాఖ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. 70 శాతం కంటేట తక్కువగా నీటిని వినియోగిస్తే సురక్షితమైనా ఈ నాలుగు మండలాల్లో 90 శాతం వరకు నీటిని వాడతుండటం భవిష్యత్తు ప్రమాదాన్ని సూచిస్తోంది. భూగర్భ జలాలు ఎక్కువగా వినియోగం అవుతున్న ఈ మండలాల్లో రానున్న రోజుల్లో నీటి పొదుపు చర్యలు పాటించడంతోపాటు వృథా నీటిని భూమిలోకి ఇంకించే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. యాసంగిలో జిల్లాలో 1.70 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగుచేస్తున్నారు. ఇందులో 55 వేల ఎకరాల్లో బోరుబావులపై ఆధారపడి పండిస్తున్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా జరుగుతుండటంతో నీటి వినియోగం ఎక్కువ అవుతోంది. చాలా ప్రాంతాల్లో రైతులు అవసరం లేకుండా పంపుసెట్లు నడిపిస్తున్నారు. ఒకవేళ అవసరం లేకుండా మోటారు నిలిపివేస్తే ఇక్కడి నీటి ఊటలు పక్కనున్న బావిలోకి వెళ్లిపోయే అవకాశం ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నిరంతర ఉచిత విద్యుత్తు అందుతుండటంతో రాత్రి సమయాల్లో నీటి వినియోగం ఎక్కువగా జరుగుతుండటంతో భవిష్యత్‌లో నీటి ముప్పును సూచిస్తోంది. జిల్లాలో 53 వేల ఆటోస్టార్టర్లు ఉండగా.. 20 వేల మంది రైతులు ఆ స్టార్టర్ల స్వచ్ఛందగా తొలగించినా.. ఇంకా 33 వేల వరకు ఉండటంతో అవసరం లేకున్నా నీటిని ఉపయోగిస్తున్నారు. దీంతో భూగర్భజలాలు అడుగంటుపోతున్నాయి. నీరుందని వృథా నీటిని భూమిలోకి ఇంకించని కారణంగా మండుతున్న ఎండల కారణంగా ఆవిరి రూపంలో 30 శాతం నీరు కనుమరుగవుతోంది. ప్రస్తుతం ప్రస్తుతం 6.95 ఉన్న భూగర్భజలం మేనెలాఖరు వరకు 10 నుంచి 12 మీటర్లకు పడిపోయే ప్రమాదం ఉందని భూగర్భజలశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుంటే కొంతవరకైనా నీటి సమస్య నుంచి బయటపడే అవకాశం ఉందని చెబుతున్నారు.

# కొలువుల వేటలో కొత్త నమూనా




ఖమ్మం:ఎట్టకేలకు ఖమ్మం నగరంలో నమూనా ఉపాధి కేంద్రం (మోడల్ కెరీర్ సెంటర్) కొలువుదీరింది. టేకులపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో కట్టిన భవనంలో ఈ నెల 4న జరిగే జాబ్‌మేళాతో కార్యకలాపాలు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. దశాబ్దాలుగా మూస పద్ధతిలో కొనసాగుతున్న ఉపాధి కల్పన శాఖ రూపురేఖలు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ మోడల్ కెరీర్ సెంటర్లను ఏర్పాటు చేసింది. భవన నిర్మాణానికి రూ.15 లక్షలు నిధులు అందించింది. మూడేళ్ల జాప్యం తర్వాత ఇప్పటికి పనులు పూర్తయ్యాయి. ఇందుకోసం జిల్లా యంత్రాంగం రూ.2 లక్షల నిధులు అందించింది. నిజానికి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఇక్కడకు మార్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసినా ఆ శాఖ నూతన కలెక్టరేట్ భవనంలోకి చేరింది. జాబ్‌మేళాలు నిర్వహించి ఇక్కడా ఉపాధి సేవలు అందించాలని

ఆ శాఖ నిర్ణయించింది. మోడల్ కెరీర్ సెంటర్‌లో కేంద్రం యంగ్ ప్రొఫెషనల్ పేరుతో ఓ పోస్టు ఏర్పాటు చేశారు. ఇతను జిల్లా ఉపాధి కల్పనాధికారి పర్యవేక్షణలో జిల్లాలోని కళాశాలలకు వెళ్లి ఉద్యోగ, ఉపాధిసమాచారంపై అవగాహన కల్పిస్తారు. కార్యాలయంలో యువ సదస్సులు నిర్వహిస్తారు. ఇందుకోసం హాలు ఉంది. యువత ఉపయోగార్థం కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. ఉద్యోగాల వర్చువల్ ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించుకునే సదుపాయాలు పొందుపర్చారు. బిహార్ రాష్ట్రానికి చెందిన ధర్మేంద్ర కుమార్ యంగ్ ప్రొఫెషనల్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సెంటర్ కోసం కంప్యూటర్లు, ఇతర సామగ్రి గురువారం వచ్చాయని, 4న ఉద్యోగ మేళాతో కేంద్రం అందుబాటులోకి వస్తుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ వివరించారు.



జగిత్యాల ఆర్డీసీ డిపోలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించిన కార్మికులు, ఉద్యోగులు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించటంపై సంతోషం వ్యక్తం చేశారు. జగిత్యాల డిపో వెంకట నర్సప్పతో పాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొని సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామం నుండి 60 మంది యువత తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కరీంనగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరిక



మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన మున్సిపల్ కమిషనర్ గా భాద్యతలు స్వీకరించిన అనిల్ బాబు

## మణిపురి మరణవేదన

(కవిత)

ఆడబిడ్డల ఆక్రందనలో,
అడవులు ఆక్రోశిస్తున్నాయి,
ఆలన లేని పాలనలో,
ఆర్తనాదాలు వినేవారేరీ?

భూమి బద్దలౌతోందో?
రక్త వర్షం కురిపిస్తోందో?
దిక్కులు పిక్కటిల్లుతున్నాయో?
గుండెలు ముక్కలౌతున్నాయో?

మణిపురియైనా,
నాగపురియైనా,
పడగ విప్పిన నాగులు,
బుసలు కొట్టే కాలమా?

అడవి బిడ్డలు అరుస్తొంటే,
చెవిన పేను పార్తలేదా?
పెనుగులాటల,ఆటలాడే,
పిశాచాల పీక కోసి,
పీనుగను చేయలేరా?

ఆడపిల్లల చెరచే,
హక్కునెవ్వడిచ్చెరా?
ఒంటి మీద చెయ్యి వేసే,
ధైర్యమెవ్వడిచ్చెరా?

కంటనీరు మింట తాకే,
మంటలెవ్వడు బెట్టెరా?
అంటరాని పేరుతోనే,
మంట గలిపేదెవడురా?

వాడేమన్నా కన్నవాడా?
వాడేమన్నా పెంచినోడా?
వావి వరుస ఉన్నవాడా?
వాడ వాడల ఇదే కీడా?

ఆడపిల్లను అంటితే,
నడివీధిన కాల్చివేసే,
చట్టాన్ని తేనేలేరా?
ఉట్టి మాటల మూటలెందుకు?

తగలబెట్టండి,
పాతచట్టాలను,
బొంద బెట్టండి,
రోత నీతులను!

నాయకుల నిద్రమత్తా?
నిర్ణయం తీసుకోలేరా?
నోటి మాటలు ముత్యాలైనవా?

నరికి వేయమని జీవో వద్దా?

రక్తపు ముద్దలు జేసి,
రాబందులు,గద్దల పాలా?
ముద్ద ఎట్లా దిగుతాంది?
గద్దె నున్న పెద్దోళ్ళకు?

భయం లేని మృగపు రాజ్యం,
భక్తి లేని మగత రాజ్యం,
అండ దొరకని గూండాల రాజ్యం,
అదుగుకొక హత్యాచారాల కాలం!

కాల్చి పడేయమని,
జీవో ఇవ్వలేరా?
కాల్చి వేయండి, చెత్త నాకొడుకుల!
కన్నీటి చుక్కలిక రాలకుండా!
కామపు చూపు తాకకుండా!

తప్పుడు నా కొడుకులు
తలయెత్తకుండా!
లుచ్ఛాల కుచ్చపడి,
ఉలిక్కిపడి వణికేలా!!
రక్తానికి రక్తం,
ప్రాణానికి ప్రాణం,
జీవో కావాలిప్పుడు!
నరికి పారేసే జీవో కావాలె!

ఉరికి ఉరికి, తరిమి తరిమి,
కాయఖండము చేసేటట్టు,
యముడు సైతం వణికేటట్టు!
అమ్మాయి అంటే, అమ్మ అనేట్టూ!!

ఆడపిల్లలు, మల్లెలోలే,
విరిసి, మురిసి, మెరవాలె!
అమ్మానాన్నల కలల పంటై!
అవనియంతా పచ్చని పంటై!!



రచన:
కె. జగదీశ్వరి, జనగామ

# అనధికారిక కోతలు



పెద్దపల్లి : వ్యవసాయానికి ఇస్తున్న 24గంటల విద్యుత్ సరఫరాలో నెల రోజులుగా కోతలు విధిస్తున్నారు. దీంతో రైతులు కరెంట్ మోటార్ల వద్దనే కాపలా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు కరెంట్ వస్తుందో.. ఎప్పుడు కరెంట్ పోతున్నదో తెలియకుండా పోతున్నది. కోతలు విధించిన ఇస్తున్న ఆ కరెంట్‌ను కూడా ఒక షెడ్యూల్ ప్రకారం ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నెలరోజుల నుంచి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో అప్పుడే పంటలు ఎండిపోవడం ప్రారంభమయ్యాయి. జిల్లాలో 72,579 వ్యవసాయ బావులు, బోర్ బావులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నది. వీటి కింద 1,00,831 ఎకరాల భూములు సాగవుతున్నాయి. ఇందులో 85 శాతానికి పైగా రైతులు వరి పంటనే సాగు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి, గృహ, పరిశ్రమలకు 24గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నది. అప్పుడప్పుడు మాత్రమే కోతలు విధిస్తున్నది. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరగడంతో పాటు నీటి వనరులు పెరిగాయి. దీంతో వ్యవసాయానికి ఇస్తున్న 24గంటల విద్యుత్ సరఫరాను అనధికారికంగా 12 గంటలకు కుదించింది. గడిచిన వానాకాలం సీజన్‌లో మధ్యమధ్యలో వ్యవసాయానికి 12 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసింది. ఇలా డిసెంబరు నెలాఖరు వరకు విద్యుత్ సరఫరా చేసినప్పటికీ, జనవరి నెల నుంచి పొద్దంతా, రాత్రంతా త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేస్తున్నారు. కరెంట్ సరఫరా ఎప్పుడు చేస్తున్నారో, ఎప్పుడు నిలిపివేస్తున్నారో తెలియని అయోమయస్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. వరంగల్‌లోగల ఎన్‌పీడీసీఎల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నుంచి వచ్చే మెస్సేజ్‌లను బట్టి కరెంట్ సరఫరా చేస్తున్నారు. గతంలో విద్యుత్ కోతలు విధించినప్పటికీ, సరఫరాకు సంబంధించి సబ్‌స్టేషన్ల వారీగా నిర్దిష్టమైన వేళలతో ఒక షెడ్యూల్‌ను రూపొందించారు. దాని గురించి ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేశారు. కరెంట్ వచ్చే సమయానికి అరగంట ముందు రైతులు పొలాల వద్దకు చేరుకుని మోటార్లు ఆన్ చేసుకునే వాళ్లు. కానీ ఇప్పుడు ఎప్పుడు కరెంట్ వస్తున్నదో తెలియక రైతులు అయోమయానికి గురవుతున్నారు. రాత్రివేళల్లో పొలాల వద్దకు వెళ్లి కరెంట్ పెట్టేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. విషపు పురుగులు ఎక్కడ కాటేస్తాయోనని భయపడుతున్నారు. అనధికారిక కోతల వల్ల ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే మాత్రం మార్చిలో పెద్దఎత్తున వరి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నది. ఇంతకు ముందు 24 గంటల పాటు కరెంట్ సరఫరా చేసినప్పుడు కరెంట్ మోటార్లకు బిగించిన ఆటోమేటిక్ స్టాటర్లను తొలగించిన రైతులు అవసరం ఉన్నప్పుడు మాత్రమే కరెంట్ పెట్టి పొలాలకు నీళ్లు కట్టారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండాపోయింది. ఒక విధానం అంటూ లేకుండా కరెంట్ సరఫరా చేస్తుండడంతో కొందరు రైతులు మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్లను బిగిస్తున్నారు. త్రీఫేజ్ కరెంట్ సరఫరా వేళల గురించి రైతులకు సమాధానాలు చెప్పలేక ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది రైతులకు సమాధానాలు చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయానికి 24 గంటల కరెంట్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. లేనట్లయితే రోడ్డెక్కి ధర్నాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# నాడు-నేడు అక్రమాలపై విచారణ

బత్తలపల్లి, : మండలంలోని వేల్పుమడుగు ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనుల్లో అక్రమాలపై అధికారులువిచారణ చేపట్టారు. పాఠశాల కమిటీ ఖాతా నుంచి ఏకంగా సెల్ఫ్ పేరుతో రూ.1.48 లక్షలు డ్రా చేసినట్లు తేలింది. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు సీరియస్ అయినట్లు తెలిసింది. దీంతో ఏఈ రమణయ్య, ఎంఈఓ చాముండేశ్వరి, పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి నిఖిత పాఠశాల వద్దకు చేరుకున్నారు. నిధుల డ్రాకు సంబంధించి చెక్కులను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్ఫ్ పేరుతో రూ.1.48 లక్షలు, సీఆర్పీ గోవిందరెడ్డి పేరుమీద రూ.20 వేలు డ్రా చేసినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. పనులు చేసిన వారి పేరుమీద, సామగ్రి కొనుగోలు చేసిన వారి పేరుమీద మాత్రమే చెక్కులు ఇవ్వాల్సి ఉంది. అలాకాకుండా సెల్ఫ్, సీఆర్పీ పేరుతో నిధులు డ్రా చేయడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చినట్లు విచారణ కమిటీ తెలిపింది. నాడు-నేడు పనుల్లో అక్రమ వ్యవహారం బయటపడుతుందని ప్రధానోపాధ్యాయుడు దశమోహన రెడ్డి అప్రమత్తమ య్యారు. నిర్మాణ సామగ్రి తోలించకుండానే బిల్లులు డ్రా చేసినట్లు ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. దీంతో పాఠశాల వద్దకు రూ.లక్షకుపైగా



విలువచేసే కడ్డీలను చేర్చినట్లు పాఠశాల వర్గాల ద్వారా తెలిసింది. కంకర, రాళ్లు, ఇటుకలతో నిధులు డ్రా చేశారు. అప్పటికప్పుడు వాటిని తోలించడం సాధ్యాం కాలేదని తెలుస్తోంది. దీంతో ఆ మొత్తం నిధులకు సమాన విలువతో మొత్తం కడ్డీలను తోలించారని సమాచారం. ఒక సామగ్రి సంబంధించి నగదు డ్రాచేసి, మరొకటి తోలి కప్పిపుచ్చే ప్రయత్నం చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# మూడేళ్లుగా మాటలే



అనంతపురం :జిల్లా సర్వజన ఆస్పత్రిలో ప్రసవాలు అధికంగా జరుగుతుంటాయి. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి రోజుకు 20 మందికి పైగా గర్భిణులు ప్రసవం కోసం వస్తుంటారు. సిజేరియన చేయించుకున్నవారు వారం పాటు ఉండాల్సి వస్తుంది. సాధారణ ప్రసవం జరిగినా బాలింతలు రెండుమూడు రోజులు ఉండాల్సి వస్తుంది. కానీ వీరికి సరిపడా పడకలు లేవు. అందుకే రెండు మంచాలను దగ్గరకు జరిపి.. ముగ్గురు బాలింతలకు కేటాయిస్తున్నారు. రద్దీ మరింత ఎక్కువ ఉన్నప్పుడు ఒక్కో మంచంపై ఇద్దరు బాలింతలు ఉంటున్నారు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి మాతాశిశు సంరక్షణ విభాగాన్ని (ఎంసీహెచ బ్లాక్) నిర్మించాలని నిర్ణయించారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రతిపాదన ఉంది. టీడీపీ హయాంలో ఎంసీహెచ బ్లాక్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఎంసీహెచతోపాటు ఇతర విభాగాల బ్లాక్‌ల ఏర్పాటుకు టెండర్లు పూర్తి చేశారు. జలవనరుల శాఖ, ఆర్ అండ్ బీ కార్యాలయాలను ఖాళీ చేయించి, 8.3 ఎకరాల్లో ఎంసీహెచ, సర్జికల్ బ్లాక్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. జలవనరుల శాఖ కార్యాలయాన్ని ఆగమేఘాలపై ఖాళీ చేయించారు. అక్కడ ఏడాది క్రితం సర్జికల్ బ్లాక్ పనులు మొదలుపెట్టారు. కానీ ఇప్పటికీ గుంతలకే పరిమితమైంది. మరోవైపు ఆర్ అండ్ బీ కార్యాలయాన్ని ఖాళీ చేయించడం లేదు. దీని గురించి ఎవరూ నోరుమెదపడం లేదు. అక్కడే ఎంసీహెచ బ్లాక్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. 'ఆర్ అండ్ బీ కార్యాలయాన్నే ఖాళీ చేయించలేదు.. ఇక పనులు మొదలు పెట్టేది ఎప్పుడు..?' అని జిల్లా ప్రజలు నిట్టూరుస్తున్నారు. తల్లీబిడ్డల కష్టాలు కొనసాగక తప్పదని అర్థమౌతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులలో చిత్తశుద్ధి లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని విమర్శలు వస్తున్నాయి.

# సాగునీటికి తంటాలు

విడపనకల్లు:జూనలో మిరపను సాగు చేసిన రైతులు పెట్టుబడుల కోసం రూ.లక్షలు అప్పు చేశారు. అధిక వర్షాల కారణంగా నల్లి తామర ఆశించింది. దీంతో వేల ఎకరాల్లో పంటను వదిలేశారు. మరి కొందరు పట్టువదలని విక్రమార్కుల్లా మందులు పిచికారీ చేస్తూ చివరి దశకు పంటను తెచ్చారు. ఇప్పటికే ఎకరాకు రూ.2.50 లక్షలు పెట్టుబడి పెట్టి పీకల్లోతు అప్పుల్లో కూరుకు పోయారు. డిసెంబరు చివరి వారంలో పైరు సిగలో కాపు మొదలైంది. దీంతో రైతులకు ఆశలు చిగురించాయి. జనవరిలో కాయలు ఊరి.. రంగు మారుతున్నాయి. ఈ పరిస్థితిలో మిరప పంటకు నీరు చాలా అవసరం. మరో ఒకటిన్నర నెల జీబీసీకి సాగు నీరు వస్తే దిగుబడి చేతికి వస్తుంది. రైతులు గట్టెక్కే అవకాశం ఉంది. అందుకే మార్చి 15 వరకూ సాగు నీరు ఇవ్వాలని రైతులు విన్నవిస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం రైతులు అమరావతికి వెళ్లి ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రాన్ని ఇచ్చి వచ్చారు. మిరప పంటను 5 ఎకరాల్లో సాగు చేశాను. ఇందులో రెండు ఎకరాలు కౌలుకు, మూడు ఎకరాలు సొంత పొలం. నల్లి తామర సోకి మూడు ఎకరాల్లో పంట ఎండి పోయింది. ఉన్న రెండు ఎకరాల పంటను కాపాడుకోవాలంటే కనీసం మార్చి 15 వరకూ సాగు నీరు ఇవ్వాలి. లేక పోతే పూర్తిగా నష్టపోతాం. నాలుగు ఎకరాల్లో మిరప సాగు చేసి, నల్లి తామర దెబ్బకు నష్టపోయాను. దీంతో రైతులకు ఆశలు చిగురించాయి. జనవరిలో కాయలు ఊరి.. రంగు మారుతున్నాయి. ఈ పరిస్థితిలో మిరప పంటకు నీరు చాలా అవసరం. మరో ఒకటిన్నర నెల జీబీసీకి సాగు నీరు వస్తే దిగుబడి చేతికి వస్తుంది. రైతులు గట్టెక్కే అవకాశం ఉంది. అందుకే మార్చి 15 వరకూ సాగు నీరు ఇవ్వాలనిఆశ వదులుకోలేక వివిధ ప్రాంతాల నుంచి పురుగు మందులను తెచ్చి పంటలను కాపాడు కుంటూ వచ్చాను. ఇప్పటికి ఎకరాకు రూ.2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టాను. ఉన్న కాయలు రంగు మారి దిగుబడి రావాలంటే ప్రభుత్వం కనికరించాలి. మార్చి 15 వరకూ సాగు నీరు ఇచ్చి ఆదుకోవాలి. లేదంటే అప్పుల్లో మునిగిపోతాం. రాష్ట్రానికి వచ్చే సాగు నీటి కోటా పూర్తి అయ్యింది. తుంగభద్ర వద్దే సాగు నీటిని తగ్గించి బంద్ చేశారు. ఫిబ్రవరి వరకు సాగు నీరు ఇవ్వలేము. ఉన్న నీటినే వాడుకోవాలి. అధికారులు పైనుంచి నీటిని అదనంగా తీసుకువస్తే ఫిబ్రవరి 20 వరకూ సాగు నీరు ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం వారానికి సరిపడే విధంగా 200 క్యూసెక్కులు నీటిని ఇస్తున్నాము.



# కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికుల కష్టాలు తీరేనా?

కాగజ్‌నగర్,:కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లింపుల విషయం ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఎస్పీఎం నుంచి రావాల్సి ఆస్తిపన్ను సమస్య ఒక కొలిక్కి వచ్చింది. 2014లో మిల్లు మూతబడిన తర్వాత ఎస్పీఎం ఆస్తిపన్ను కట్టలేదు. 2018లో ఎస్పీఎం మిల్లును జేకే యాజమాన్యం టేకోవర్ చేసుకొని పునరుద్దరణ చేసింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు తమకు ఆస్తిపన్ను రూ.7కోట్ల మేర రావాల్సి ఉందని నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసుల ఆధారంగా జేకే యాజమాన్యం తాము మిల్లును నూతనంగా పునరుద్దరించామని, పాత బకాయిల కట్టలేమని హైకోర్టును ఆశ్రయించింది. ఇందులో కొంతమేర చెల్లించాలని కోర్టు సూచించటంతో పలు దఫాలుగా చెల్లిస్తామంది. ప్రతిఏటా రూ.87లక్షలు చెల్లించాలని కోర్టు పేర్కొంది. జేకే యాజమాన్యం తమ పరిధిలోకి వచ్చే క్వార్టర్లు, ఇతరత్రా వాటిపై కూడా ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారని జాయింట్ సర్వే చేయాలని నాలుగు నెలల క్రితం కలెక్టర్, మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలను అందజేసింది. దీంతో గత నాలుగు నెలల నుంచి ఎస్పీఎం పరిధిలోకి వచ్చిన క్వార్టర్లు, ఖాళీ స్థలాలు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని కొత్త ఆస్తిపన్ను బిల్లును రివైజ్ చేశారు. దీంతో ఏటా రూ.56 లక్షలు, పాత బకాయిలు రూ.2.53 కోట్లు చెల్లించాలని మున్సిపాలిటీ వారు పేర్కొన్నారు. ఈ మేరకు మిల్లుకు తాజా లెక్కలతో కూడిన నోటీసులను అందజేశారు. ఈ లెక్క ప్రకారం ఎస్పీఎం యాజమా న్యం ఆస్తి పన్ను చెల్లిస్తే కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తీరే అవకాశాలు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో మొత్తం కాంట్రాక్టు కార్మికులు 141మంది పని చేస్తుండగా వీరికి నెల వారీగా




ఒక్కొక్కరికి రూ.12,000 జీతాలు ఇస్తున్నారు. ఇందులో ఈఎస్ఐ, పీఎఫ్ కోత రూ.1200 కట్ చేస్తున్నారు. కానీ జీతాల్లో కోత విధించిన డబ్బులు గత ఐదేళ్లుగా ఈఎస్ఐ, పీఎఫ్ కార్పొరేషన్‌లకు అధికారులు చెల్లించటం లేదు. అధికారిక లెక్కల ప్రకారం ఈ బకాయిలు రూ.90 లక్షల మేర ఉన్నాయి. ఈ బకాయిలు చెల్లిస్తేనే ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా అత్యవసరముంటే హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రులకు తరలించి మెరుగైన వైద్యం పొందే అవకాశం ఉంటుంది. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేం దుకు చర్యలు తీసుకుంటున్నాం. పెండింగ్ బకాయిల విషయంలో ఉన్నతాధికారులకు పూర్తి స్థాయి నివేదికలను పంపించాం. ఎస్పీఎం ఆస్తి పన్ను సమస్య కూడా కొలిక్కి వచ్చింది. త్వరలోనే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం.

# అమ్మఒడిలోకి నగదు రాదేం..?



భువనగిరి : భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్‌కు చెందిన రజితకు జిల్లా కేంద్రాసుపత్రిలో ఆరు నెలల క్రితం ప్రసవమైంది. కేసీఆర్ కిట్‌ను అందజేశారు. నగదు ప్రోత్సాహకం కోసం వివరాలు అందజేసినా ఇప్పటి వరకు ఖాతాలో డబ్బులు జమకాలేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి అయిన బాలింతలకు ప్రభుత్వం అమ్మఒడి పథకం ద్వారా కేసీఆర్ కిట్, నగదును అందిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకొని అక్కడే ప్రసవిస్తే మగబిడ్డకు రూ 12 వేలు, ఆడబిడ్డకు రూ. 13 వేల నగదు అందిస్తున్నారు. జిల్లాలో 2021లో 1776 మందికి బ్యాంకుతో పాటు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర కారణాలతో నగదు అందలేదు. 2022 సంవత్సరంలో కిట్లు అంది అన్ని ధ్రువపత్రాలు అందజేసినా 10,999 మంది నగదు విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. నాలుగు విడతల్లో ప్రభుత్వం ఆర్థిక సాయం గర్భిణులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. గర్భం దాల్చినవారు సంబంధిత ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల వద్ద రిజిస్టర్ చేసుకుని అయిదు నెలల లోపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేసుకోవాలి. గర్భిణులకు మొదటి విడుతగా రూ.3 వేలు ఖాతాలో జమవుతాయి. ఇలా నాలుగు విడుతలుగా ప్రసూతి అయ్యే వరకు మొత్తం నగదు ప్రోత్సాహకం అందజేస్తారు. రెండు కాన్పు లకు మాత్రమే అవకాశం ఉంటుంది. కేసీఆర్ కిట్, నగదు ప్రోత్సాహకం అందజేస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గతంలో పోల్చితే పెరిగాయి.

# నాణ్యత.. మూణ్ణాళ్ల ముచ్చట

సూళ్లూరుపేట :పర్యాటక రంగానికి నూతన శోభ తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్ల నిధులు కుమ్మరిస్తున్నాయి. ఈ నిధులతో చేపడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకపోవడంతో ఏళ్ల తరబడి మన్నికగా ఉండాల్సిన నిర్మాణాలు ప్రారంభానికి ముందే మూణ్ణాళ్ల ముచ్చటగా మిగిలిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితి పులికాట్ పక్షుల అభయారణ్యం అటకానితిప్పలో నెలకొంది. 2016లో కేంద్రం పులికాట్, నేలపట్టు, అటకానితిప్ప, భీమునివారిపాళెం, వేనాడు, ఇరకం, ఉబ్బలమడుగు(వరదయ్యపాళెం) ప్రాంతాలను కలిపి కోస్టల్ టూరిజం సర్క్యూట్ కిందకు తీసుకొచ్చింది. అప్పట్లో ఈ ప్రాంతాల అభివృద్ధికి స్వదేశీ దర్శన్ పథకం కింద రూ.21 కోట్ల మేర నిధులు కేటాయించారు. వివిధ పనులకు సంబంధించి టెండర్లు చేపట్టారు. ఇందులో పులికాట్ పరిధిలోని అటకానితిప్ప వద్ద ఉన్న పర్యావరణ విజ్ఞానకేంద్రంలో హొటల్, బోటు షికారుకు గుంత, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆటవస్తువులు, బల్లలు, చిన్న చిన్న గుడిసెలు(పగోడ) నిర్మించేలా డిజైన్లు చేశారు. ఈ పనులను రూ.93 లక్షలతో చేపట్టారు. పనులు పూర్తయినట్లు దస్త్రాలు చెబుతున్నాయి. ఇవి ప్రారంభం కాక మునుపే కూలిపోతున్నాయి. అటకానితిప్ప పర్యావరణ విజ్ఞాన కేంద్రంలో నిర్మించిన హొటల్ ఇంకా వినియోగంలోకి రాలేదు. కానీ అందులోని పైకప్పు సీలింగ్ కొన్నిచోట్ల ఊడిపోయి కిందపడ్డాయి. అలాగే పర్యాటకులు కూర్చొని కొద్దిసేపు సేద తీరేందుకు, ఏమైనా అల్పహారం



తినేందుకు వీలుగా చిన్న చిన్న గుడిసెలు(పగోడ) ఏర్పాటు చేశారు. వీటిల్లో కొన్నింటికి అపుడే పై కప్పు రంధ్రాలు పడ్డాయి. వర్షపు నీరంతా లోనికి వస్తుంది. ఇక్కడే ఉండే చిన్నపాటి చెరువు(నీటి గుంత)లో పర్యాటకుల కోసం బోటు షికారు ఏర్పాటు చేయాలని తలచారు. ఆ మేరకు దానిని ఆధునికీకరించారు. చుట్టూ రివిట్‌మెంట్ నిర్మించారు. అయితే ఈ రివిట్‌మెంటు నిబంధనల మేరకు చేయలేదు. దాంతో రాళ్లు ఊడి గుంతలో పడుతున్నాయి. కొన్నిచోట్ల గుంతలోనే పెద్ద రాళ్లను వదిలిపెట్టారు. ఇలాంటి కారణాలతో ఇది నేటికీ వినియోగం లోకి రాలేదు. ఇంకా స్వాధీనం చేసుకోలేదు: పులికాట్‌లోని అటకానితిప్పలో పర్యాటకుల కోసం వివిధ అభివృద్ధి పనులను పర్యాటకశాఖ ఆధ్వర్యాన చేపట్టారు. ఇందులో పలు నిర్మాణాలు నాణ్యతగా లేవు. కొన్ని అప్పుడే పాడవుతున్నాయి. వీటిని మేము ఇంకా స్వాధీనం చేసుకోలేదు. దీనిపై మా ఉన్నతాధికారులకు సైతం తెలియజేశాం.

# భోజనం పెట్టాలంటే అప్పు చేయాల్సిందే.!



అనంత :మెస్ బిల్లులు రాక వసతి గృహాల సంక్షేమ అధికారుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అనే పరిస్థితి ఏర్పడింది. ఏకంగా నెలల తరబడి బిల్లులు రాక పడరాని పాట్లు పడాల్సివస్తోంది. ఇతర శాఖల్లోని వసతిగృహాలకు కొంత వరకు బిల్లులు వస్తున్నా గిరిజన సంక్షేమ వార్డెన్ల పరిస్థితి దారుణంగా మారింది. ఓ అధికారి నిర్లక్ష్యం.. వారి పాలిట శాపంగా మారింది. ఏడు నెలలుగా ఇదే తీరు నెలకొంది. జిల్లాల విభజన సందర్భంగా చేసిన తప్పిదం ఇప్పటి దాకా వెంటాడుతూనే ఉంది. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని గిరిజన సంక్షేమ వసతిగృహాలకు బడ్జెట్ లేక ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇంతకుముందు గిరిజన సంక్షేమ వసతిగృహాలకు పెనుకొండ సహాయ సంక్షేమ అధికారి పరిధి ద్వారా బిల్లులు మంజూరు అయ్యేవి. జిల్లా విభజన తరువాత అక్కడి సహాయ సంక్షేమ శాఖ కార్యాలయం పుట్టపర్తికి మారింది. మరో ప్రాంతంలో డీడీఓ (డ్రాయింగ్ డిస్బర్సింగ్ ఆఫీసర్ )కోడ్ వస్తుందని అక్కడ ఉన్న అధికారి థంబ్ లేకుండా నిష్క్రమించారు. బడ్జెట్‌ను సైతం సరెండరు చేయడంతో విద్యార్థులకు అందాల్సిన నిధులు వెనక్కిపోయాయి. ఏకంగా రూ.81 లక్షలు రాలేదు. దీంతో ఉమ్మడి జిల్లా పరిధిలోని 20 గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. వాటి పరిధిలో 3వేల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. ఇటీవలే అరకొరగా మూడు, నాలుగు విడతల్లో నిధులు వచ్చాయి. ఆగస్టు నుంచి ఫిబ్రవరి వరకు బిల్లులు రావాల్సి ఉంది. వార్డెన్లు అప్పులు చేసి తిప్పలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈక్రమంలో మెనూ ప్రకారం భోజనం పెట్టలేకపోతున్నారు. బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. కొన్ని ప్రాంతాలకు బడ్జెట్ తక్కువగా విడుదల చేస్తున్నారు. శ్రీసత్యసాయి, గుత్తి డివిజన్లను కొత్తగా ఏర్పాటు చేసి డీడీఓ కోడ్ రాకపోవడంతో బిల్లులు రావడం లేదు. అనంతపురం డివిజన్ పరిధిలో కళాశాల వసతి గృహాలకు నాలుగు నెలలుగా మెస్ బిల్లులు రాకపోవడంతో వార్డెన్లుకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రీమెట్రిక్ వసతిగృహాలకు రెండు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

# బల్దియాకు నాసిరకం చీపుర్లు సరఫరా

ఆదిలాబాద్ : బల్దియా పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజూ పట్టణంలో వీధులు, రహదారులను ఊడ్చేందుకు కొనుగోలు చేసిన చీపుర్ల నాసిరకంగా ఉన్నాయి. బల్దియా అధికారులు చీపుర్ల కొనుగోలుకు రూ.5 లక్షలతో టెండరు పిలిచారు. వరంగల్‌కు చెందిన గుత్తేదారు టెండరు దక్కించుకుని నాసిరకంగా ఉన్న 15 వేల చీపుర్లను సరఫరా చేశారు. వాటిని వినియోగిస్తే త్వరగానే చెడిపోయేలా ఉండటంతో గమనించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్ కమిషనర్ ఎ.శైలజ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె ఆదేశంతో వాటిని వెనక్కి పంపించాలని నిర్ణయించారు. గుత్తేదారుతో ఫోన్‌లో మాట్లాడగా వాటి స్థానంలో మన్నికైన చీపుర్లను పంపిస్తామని చెప్పారు. దీంతో గురువారం వాటిని లారీలో వెనక్కి పంపారు.

# పోడు భూములకు పట్టాలొస్తున్నాయ్..



ఆదిలాబాద్, : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా అటవీ భూముల్లో వ్యవసాయం చేస్తున్న రైతులకు త్వరలో పట్టాలు అందనున్నాయి. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. మూ డు రోజుల కిందట గిరిజ న సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, సీఎస్ శాంతికు మారి ఇటీవల కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అటవీ భూములను సాగు చేస్తున్న గిరిజన, ఇతర రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్య పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పోడు వ్యవసాయం చేస్తు న్న గిరిజనులు, ఇతర రైతుల నుంచి గతేడాది నవంబరులో దరఖాస్తులు స్వీకరించారు. అటవీ హక్కు పత్రాల పంపిణీలో భాగంగా గ్రామాల్లో అటవీశాఖ బీట్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఏలు పర్యటించి ఫారెస్ట్ రైట్స్ కమిటీ సభ్యుల సమ క్షంలో దరఖాస్తులు ఎలా చేసుకోవాలనే విషయం లో అవగాహన కల్పించి, సంబంధిత పత్రాలతో క్లెయిమ్స్ తీసుకున్నారు. అటవీ హక్కు పత్రాల పంపిణీలో భాగంగా జిల్లాలవారీగా కమిటీలను ఏర్పాటు చేసి అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం జిల్లా కమిటీలను ఏర్పాటు చేసింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి చైర్మన్‌గా, కలెక్టర్ కన్వీనర్‌గా, జిల్లా ఉన్నతాధి కారులు అధికారిక సభ్యులుగా, ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఆహ్వానితులు గా ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా 38 మండలాల్లో 248 పంచాయతీల్లోని 711 గ్రామాల్లో పోడు భూములను గిరిజనులు, ఇతర రైతులు సాగు చేస్తుండగా.. 66,004 మంది రైతులు పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు జిల్లాల్లో 2,27,129 ఎకరాల అటవీ భూములను సాగు చేస్తున్నట్లు దరఖాస్తుదారులు సూచించారు. ఉమ్మడి జిల్లాలో 33,885 మంది గిరిజన రైతులు 1,24,522 ఎకరాలు, 32,119 మంది ఇతర రైతులు 1,02,507 ఎకరాలకు గాను హక్కు పత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 11,172 మంది గిరిజనులు 44,120 ఎకరాలకు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 13,177 మంది 51,859 ఎకరాల కు, నిర్మల్ జిల్లాలో 5,076 మంది 14,955 ఎకరాలకు, మంచిర్యాల జిల్లా లో 4,460 మంది రైతులు 13,587 ఎకరాల కోసం దరఖాస్తులు అందజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో 7,172 మంది ఇతర రైతులు 28,472 ఎకరాలకు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 13,503 మంది రైతులు 44,267 ఎకరాలు, నిర్మల్ జిల్లాలో 3,590 మంది 10,037 ఎకరాలు, మంచిర్యాల జిల్లాలో 7,314 మంది రైతులు 19,8 30 ఎకరాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గిరిజన, ఇతర రైతుల దరఖాస్తులను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అటవీ భూములకు పట్టాల పంపిణీలో భాగంగా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. సర్వేలో భాగంగా అటవీ, రె వెన్యూ, పంచాయతీ కార్యదర్శి, అటవీ హ క్కుల కమిటీ సభ్యులు, స్థానిక రైతులతో కలి సి గ్రామాల్లో పర్యటించారు. దరఖాస్తు చేసుకున్న వారు ఎంత భూమిని సాగు చేస్తున్నారు. విస్తీర్ణం, నాలుగు దిక్కుల ఏ రైతులు ఉన్నారనే విషయాలను తెలుసుకున్నారు. అటవీశాఖ అధికారులు సర్వేలో భాగం గా యాప్‌ను ఉపయోగించి భూమి చుట్టు కొలత, నమోదవుతుండగా విస్తీర్ణం తెలుసుకున్నారు. దరఖాస్తులో ఉన్న కోడ్ నంబరు, రైతు పేరు, నమోదు చేసి ఫొటో తీసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సర్వే అనంతరం గ్రామసభలు నిర్వహించారు. నాకు నాలుగెకరాల పోడు వ్యవసాయ భూమి ఉంది. మా తాత తండ్రుల కాలం నుంచి ఈ భూమిని సాగు చేసుకుంటున్నాం. ప్రధానంగా వర్షాధార పంటలైన పత్తి, కంది పండిస్తాం. దీనిపై వచ్చే డబ్బుల తోనే బతుకుతం. గత పాలకులు పట్టా లిస్తామని చెప్పి ఇవ్వలేదు. కేసీఆర్ సీఎం అయ్యాక పట్టాలిస్తామని ప్రకటించారు. దర్బార్‌లో కూడా మంత్రులు సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి త్వరలో ఇస్తామని చెప్పారు. ఫలితంగా సర్కారు అందించే రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అందుతాయి. సీఎం సారు చేయవట్టే మా దశాబ్దాల కల నెరవేరుతున్నది.

# ఆర్టీసీ బస్టాండులో పార్కింగ్ బాదుడు



కరీంనగర్ :కరీంనగర్ బస్టాండ్‌లో నిత్యం వందలాది మంది వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు తమ వాహనాలను ప్రయాణ ప్రాంగణ ఆవరణలోని సైకిల్ స్టాండ్‌లో పార్కింగ్ చేస్తుంటారు. దీనిని ఆసరా చేసుకున్న స్టాండ్ నిర్వాహకులు ఇష్టారీతిలో ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ప్రయాణికులను డ్రాపింగ్, పికప్ చేసుకోవడానికి వాహనాల్లో వచ్చిన వారు ఉచితంగా పార్కింగ్ చేసే అవకాశముంది. నిర్వాహకులు మాత్రం వారి నుంచీ రుసుం వసూలు చేస్తున్నారు. బస్టాండ్ ఆవరణలో రెండు పార్కింగ్ స్థలాలు ఉన్నాయి. సైకిల్‌స్టాండ్–1 నాలుగేళ్ల కాలపరిమితితో నెలకు రూ.2,64,100(జీఎస్టీ, నిర్వహణ ఛార్జీలు అదనం), సైకిల్ స్టాండ్–2కు నెలకు రూ.2,06,850 (జీఎస్టీ, నిర్వహణ ఛార్జీలు అదనం) గుత్తేదారులు ఆర్టీసీకి చెల్లిస్తున్నారు. వాహనానికి గంటకు ఎంత ఛార్జీ వసూలు చేయాలనేది టెండర్ సమ యంలో నమోదు చేస్తారు. నిర్దేశించిన సమయాన్ని బట్టి వసూలు చేయాలి. కానీ వారు ఇష్టారాజ్యం వసూలు చేస్తున్నారు. పార్కింగ్ స్థలాల వద్ద నిర్దేశిత రుసుంల పట్టిక, సమయంతో కూడిన నామఫలకాలు ఏర్పాటు చేయలేదు. నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు వసూలు చేస్తున్నారు. వారు ఇచ్చే రసీదులో వాహనం దెబ్బతిన్నా, విలువైన వస్తువులు పోయినా సం బంధం లేదని ముద్రించడం గమనార్హం. పార్కింగ్ ప్రదేశాలు కాకుండా బస్టాండ్ ఆవరణలో ఖాళీ ప్రదేశం ఉంది. ఎవరైన బంధువులను, కుటుంబ సభ్యులను పికప్, డ్రాపింగ్ చేయడానికి వచ్చిన వారి వాహనాలు ఇక్కడ ఉచితంగా పార్కింగ్ చేసుకోవచ్చు. అలా వచ్చి పది నిమిషాలు నిలిపిన కార్ల నుంచి కూడా రూ.100 వసూలు చేస్తున్నారు. ఓ గుత్తేదారు ఇక్కడ ప్రత్యేకంగా ఓ వ్యక్తిని పెట్టి పార్కింగ్ స్థలానికి వెళ్లాలని సూచిసున్నట్లు వాహనదారులు తెలిపారు. వారు చెప్పినట్లుగా వినకపోతే టైర్ల నుంచి గాలి, ప్లగ్‌లు తీస్తున్నారు. కొందరు తమ వాహనాలను పార్కింగ్ స్థలంలో కాకుండా ఖాళీ ప్రదేశంలో ఉదయం పార్కింగ్ చేసి బస్సుల్లో వెళ్లి సాయం త్రం తీసుకెళ్తున్నారని, నిబంధనల ప్రకారం అంత సమయం అక్కడ వాహనాలను నిలపరాదని అధికారులు అంటున్నారు. కరీంనగర్ బస్టాండ్ పర్యవేక్షణ అంతా కరీంనగర్–1 డిపో పరిధిలోకి వస్తుంది. దుకాణాలు, సైకిల్ స్టాండ్ ఇలా మొత్తం చూడాల్సిన బాధ్యత ఆ డిపో అధికారులది. వీరికి తోడు ఇక్కడే ఈడీ, ఆర్ఎం, డిప్యూటీ ఆర్ఎం కార్యాలయాలు కూడా ఉన్నాయి. అయినా దీనిని అడ్డుకోవడంలేదు.

# పక్షులు కిలకిల.. వన్యప్రాణుల కళకళ



చెన్నూరు :వన్యప్రాణుల ఉరుకులు, పరుగుల సవ్వడితో ప్రాణహిత కృష్ణజింకల అభయారణ్యం కళకళలాడుతోంది. గతంలో తాగునీరు, ఆహారం కొరతతో పాటు వేటగాళ్లతో ఉండే ముప్పుతో ప్రాణభయంతో విలవిలలాడే మూగ జీవాలు ప్రస్తుతం వాటి ఆవాసాల్లో స్వేచ్ఛగా విహరిస్తున్నాయి. అడుగడుగునా రక్షణ, ఆహారం, వసతి తదితర సౌకర్యాలు మెరుగు పడటంతో వాటి వృద్ధి గణనీయం గా పెరుగుతోంది. జిల్లా సరిహద్దులో మణిహారంగా గోదావరి, ప్రాణహిత నదుల పరివాహకంగా ఉన్న ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యం వన్యప్రాణి ప్రేమికులకు కనువిందు చేస్తోంది. వన్యప్రాణుల రక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి కంపా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతుండటంతో వాటి సంతతి క్రమేపీ పెరుగుతోంది. చెన్నూరు సబ్ డివిజన్ పరిధిలోని చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి అటవీ రేంజీల్లో శాకాహార జంతువుల కోసం ప్రత్యేకంగా గడ్డిక్షేత్రాలను అభివృద్ధి చేసి ఆహారం కొరత తీరుస్తున్నారు. మరోవైపు సహజ సిద్ధంగా ఉన్న కుంటలతో పాటు ప్రత్యేకంగా మరికొన్ని నూతనంగా నిర్మించి 24 గంటల పాటు నీరు అందుబాటులో ఉంచుతుండటంతో వన్యప్రాణులకు దాహార్తి తీరుతోంది. మహారాష్ట్ర తాడోబా అడవుల నుంచి కాగజ్‌నగర్ మీదుగా మరోవైపు గడ్చిరోలి జిల్లా సిరొంచా అటవీ డివిజన్ నుంచి పులులు రాకపోకలు సాగిస్తూ ఇక్కడ ఆవాసాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాయి. వన్యప్రాణులు అటవీ ప్రాంతం దాటి బయటికి రాకుండా రక్షణ కవచాలు ఏర్పాటు చేయడంతో పాటు అనేక చోట్ల సీసీకెమెరాలు ఏర్పాటు చేసి అధికారులు అనునిత్యం పర్యవేక్షిస్తున్నారు. చెన్నూరు సబ్ డివిజన్ పరిధిలోని అడవుల్లో పులుల సంచారం పెరగడంతో వాటికి రక్షణ కల్పించడమే కాకుండా శాకాహార జంతువుల పెంపుతో ఆహారం కొరత తీర్చేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా సరిహద్దులోని సుమారు 13,600 హెక్టార్ల పరిధిలో ప్రాణహిత కృష్ణజింకల అభయారణ్యం విస్తరించి ఉంది. ఇందులో పలు రకాల మాంసాహార జంతువులతో పాటు శాకాహార జంతువులు ఉన్నాయి. కృష్ణజింకలు, చుక్కల దుప్పులు, కొండగొర్రెలు, కుందేళ్లు, సాంబర్లు, మనుబోతులు, కనుజులు, నెమళ్లు, అటవీపందులు తదితర మాంసాహార, శాకాహార జంతువులతో అభయారణ్యం తొణికిసలాడుతోంది.

# సకాలంలో పౌష్టికాహారం అందించాలి



ఎదులాపురం, : లబ్ధిదారులకు సకాలంలో పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్య ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని అదనపు కలెక్టర్ ఎన్ నటరాజ్ అన్నారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు వివిధ శాఖల ద్వారా సరఫరా చేస్తున్న పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా సకాలంలో అందేలా సంబందిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ సంక్షేమ శాఖల ద్వారా మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించేలా సంక్షేమ అధికారులు చొరవ చూపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్‌వో కిరణ్ కుమార్, డీఆర్డీవో కిషన్, ఆర్డీవో రమేశ్ రాథోడ్, డీడబ్ల్యూవోలు మిల్కా, కృష్ణవేణి, రాజలింగం, జిల్లా పౌర సరఫరాల కార్పొరేషన్ మేనేజర్ సంధ్యారాణి, భీంపూర్ జడ్పీటీసీ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# లోపించిన భద్రత.. నిబంధనలకు పాతర



కరీంనగర్ :కరీంనగర్ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. ప్రధానంగా వరద కాల్వ నిర్మాణ పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతీది కన్సల్టెన్సీ, సంబంధిత ఏజెన్సీనే పర్యవేక్షణ చేస్తుందని అంటున్న నగరపాలిక ఇంజినీరింగ్ అధికారులు..కనీసం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన వారే కరవుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పనులు జరుగుతున్న చోట స్థానికులకు అవగాహన కల్పించకపోవడం, ప్రమాదాలు జరిగితే బాధ్యుల ఎవరనే విషయాన్ని గుర్తించడం లేదు. ఇదే తరహాలో తిరుమల్‌నగర్‌లో కార్మికులు వరద కాల్వ పనులు చేస్తుండగా బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఇంటి గోడ కూలి ఓ కార్మికుడు చనిపోవడం ఆ ప్రాంతవాసులను కలచి వేసింది. ఎలాంటి భద్రత చర్యలు తీసుకోవడంలేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. గణేశ్‌నగర్ బైపాసు, హనుమాన్‌నగర్‌లో ప్రధాన వరద కాల్వ నిర్మాణ పనులకు డిసెంబరు 26న ఎడాపెడా తవ్వడంతో ఓ అపార్టుమెంట్ దగ్గర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలు కుప్పకూలాయి. రాత్రిపూట కావడంతో అటు రాకపోకలు సాగించలేదు. లేదంటే భారీ ప్రమాదం జరిగేది. వరదకాల్వ నిర్మాణ పనులను స్మార్ట్‌సిటీలో ప్రాధాన్యం ఇచ్చారు. ఈ పనులు ప్రారంభించిన సదరు ఏజెన్సీ పాత కాల్వల గుండా తవ్వడం ప్రారంభించారు. ఇంటి గోడలకు అనుకొని తవ్వుతుం డటంతో పునాదులు కూడా కదులుతున్నట్లుగా స్థానికులు చెబుతున్నారు. లోతుగా తవ్వుతుండటంతో ఇంటి పునాదులు ఆ మేరకు ఎలా ఉ ంటాయని ప్రశ్నిస్తున్నారు. మట్టి కూలి ప్రమాదకరంగా మారుతున్నాయని ఆగ్రహిస్తున్నారు. తిరుమల్‌నగర్‌లో ఇదే పరిస్థితి ఉండగా గణేశ్‌నగర్ బైపాసు రోడ్డులో కూడా అలాగే తవ్వారు. ఎడాపెడా తవ్వుతుండగా వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించడం లేదు.

ఒకటెండ్రు చోట్ల త్వరితగతిన చేస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో సాలక అల్లి వదిలేస్తున్నారు. రాకపోకలు సాగించడం కూడా గగనంగా మారుతోంది. ప్రస్తుతం తిరు మల్‌నగర్, గణేశ్‌నగర్ బైపాసు రహదారి, కట్టరాంపూర్ రోడ్డు, కోతిరాంపూర్ ప్రధాన రహదారి, రాజా థియేటర్ వైపు, పాసుపోర్టు కార్యాలయం వైపు రోడ్లు, డ్రైనేజీల పనులు సాగుతున్నా యి. గణేశ్‌నగర్ బైపాసు, తిరుమల్‌న గర్ చుట్టూ పనులు చేస్తుండగా రాకపోకలు సాగించే ప్రజలు నానావస్థలు పడుతున్నారు.

# ఆధునిక హంగులు.. సాంకేతిక బోధన




ఆదిలాబాద్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకం కింద జిల్లా నుంచి 29 పాఠశాలలు ఎంపికయ్యాయి. తొలుత మండలానికి రెండు బడులకు చోటు దక్కుతుందని భావించారు. కానీ ప్రమాణాల మేరకు లేకపోవడంతో గాదిగూడ, మావల మండలాలను చివరి నిమిషంలో జాబితా నుంచి తప్పించారు. మరికొన్ని మండలాల్లో ఒకటే ఎంపికవడంతో తొలి విడతలో జిల్లా కోటాలో ఏడింటికి స్థానం లభించలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్కారు బడులపై ప్రత్యేక దృష్టి సారించడంతో వాటి రూపురేఖలు మారనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు మన బడి' కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తుండగా.. మరిన్ని ఆధునిక హంగులు సమకూరేలా కేంద్రం పీఎంశ్రీ పథకం అమలుకు కార్యాచరణ ప్రారంభించింది. యుడైస్ ప్లస్ ప్రోగ్రాంలో నమోదైన సమాచారం ఆధారంగా పథక ఎంపిక కోసం బెంచ్‌మార్క్ స్కూల్స్ పేరిట రాష్ట్ర అధికారులు తొలుత 112 పాఠశాలలను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అక్కడి హెచ్‌ఎంలు 60 రకాల ప్రశ్నావళిని పూరించి ఫొటోలను, పంచాయ తీ, పాఠశాల తీర్మాన ప్రతులను నిర్ణీత ప్రొఫార్మాలో పీఎంశ్రీ పోర్టల్‌లో పొందుపర్చారు. ఆయా సౌకర్యాలను బట్టి మార్కులు కేటాయించారు. క్షేత్రస్థాయిలో ఆ సమాచారాన్ని తెలుసుకునేందుకు జిల్లాలో బెంచ్‌మార్కు పాఠశాలలను ఎంఈవోలు, పీజీహెచ్‌ఎంల నేతృత్వంలోని బృందాలు మండల స్థాయిలో సందర్శించారు. గ్రామీణ ప్రాంతంలో 60 శాతానికి పైగా వచ్చిన మార్కులను, అర్బన్‌లో 70 శాతానికి పైగా వచ్చిన మార్కులను పరిగణనలోకి తీసుకుని జిల్లా స్థాయిలో తొలుత 67 పాఠశాలలను ఎంపిక చేసినా.. ఆ తర్వాత క్షేత్రస్థాయిలో 64 మాత్రమే ఆన్‌లైన్‌లో పొందుపర్చిన వివరాలు సరిపోలినట్లు తేల్చారు. అదే సమాచారాన్ని రాష్ట్ర అధికారులకు నివేదిస్తే.. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా 29 బడులు మాత్రమే ఎంపికవడం గమనార్హం. పీఎంశ్రీ కింద రాష్ట్ర విద్యా శాఖ అధికారులు ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, కనీస వసతులు ఉండటం కలిసొచ్చింది. ప్రధానంగా విద్యార్థులు సరిపడా లేని పాఠశాలలను, సరైన సదుపాయాలు లేని వాటిని పరిగణన లోకి తీసుకోలేదు. ఎంపికైన వాటిలో 15 ప్రాథమిక, ప్రాథమికోన్నత, మరో 14 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఒక్కోదానికి రూ.2 కోట్ల మేర నిధులు విడుదల కానుండటంతో ఆయా బడులకు మహర్దశ రానుంది. ఆదిలాబాద్ అర్బన్, గ్రామీణం, బజార్‌హత్నూర్, బేల, భీంపూర్, బోథ్, గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, నేరడిగొండ, తలమడుగు, తాంసి, ఉట్నూరు మండలాల్లో రెండు చొప్పున, జైనథ్, నార్నూర్, సిరికొండ మండలాల్లో ఒకటి చొప్పున 29 పాఠశాలలు ఉన్నాయి.గాదిగూడ, మావల మండలాల్లో ఏ ఒక్క పాఠశాలకు స్థానం లభించలేదు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



చేవెళ్ల, : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలంలోని మల్లారెడ్డిగూడ, గొల్లగూడ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. అదేవిధంగా మల్లారెడ్డిగూడలో రూ.3లక్షల 75వేలతో, ఎర్రోని కోటాల గ్రామంలో రూ.10లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కొత్త గ్రామ పంచాయతీలు నిర్మించేందుకు రూ.20లక్షల చొప్పున మంజూరు చేశారని చెప్పారు. చేవెళ్ల మండలంలో కొత్తగా 8 గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, జడ్పీటీసీ ఎం.మాలతి, సర్పంచ్‌లు ఎం.మోహన్‌రెడ్డి, రాంచంద్రయ్య, వైఎస్ ఎంపీపీ శివప్రసాద్, ఎంపీటీసీలు రవీందర్, మాధవి, ఉపసర్పంచ్ రాధ, ఎంపీడీవో రాజ్‌కుమార్, పీఆర్‌డీఈ జగన్‌రెడ్డి, ఏఈలు అనూష, పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్, మార్కెట్ చైర్మన్ వెంకట్‌రంగారెడ్డి, వైఎస్ చైర్మన్ బి.నర్సింలు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఎర్ర మల్లేశ్, డైరెక్టర్లు కృష్ణ, నాగర్జున్‌రెడ్డి, పాయాజ్, వేంకటేశ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మన ఊరి–మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ చేకూరిందని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. మండలంలోని మహరాజ్‌పేట్‌లోమన ఊరి–మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను ప్రారంభించారు.

# ఆత్మవిశ్వాసంతో ముసుగు తొలగింది..!



జీవితంలో ప్రతికూల పరిస్థితులు ఎదురయినప్పుడు అనుకూలంగా మార్చుకోడానికి ధైట్యర్యంగా ముందుకు అడుగు వేయాలి. ప్రార్థన చేసింది అదే. బాల్యం నుంచి బొల్లి సమస్యతో బాధపడుతూ ముఖాన్ని కొన్నేళ్లపాటు ముసుగులో దాచుకుంది. ఆత్మవిశ్వాసంతో తీసుకున్న నిర్ణయంతో మచ్చలున్న ముఖానికే మెరుగులు దిద్దుకుంది. హేళన చేసిన వారి నోటికి తాళం వేసి మనసుకు అయిన గాయాలను తొలగించుకుంటోంది. ఒకప్పుడు సన్నగా, నాజుగ్గా, అందంగా ఉన్న వాళ్లు, ఏ లోపం లేని వాళ్లే మోడలింగ్ రంగానికి వచ్చే వారు. కాని గత కొంత కాలం నుంచి ఈ రంగంలో కూడా మార్పులు వస్తున్నాయి. యాసిడ్ దాడి బాధితులు, లింగవివక్ష గురయిన వాళ్లు, బిడ్డతల్లులు కూడా ఈ రంగంలో పాల్గొని తమ ఆత్మవిశ్వాసాన్ని నిరూపించుకుంటు న్నారు. వాళ్లలో బెంగుళూరుకు చెందిన ప్రార్థన కూడా చేరారు. తన ముఖం మొత్తం బొల్లి మచ్చలు. అయినా బాధపడకుండా ఆ మచ్చలతోనే తనదైన స్టైల్‌లో తన ముఖాన్ని తీర్చిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నారు. 'నాకు పదకొండేళ్ల వయస్సులో ముఖానికి అక్కడక్కడ తెల్లని మచ్చలు వచ్చాయి. మొదట వాటిని పెద్దగా పట్టించుకోలేదు. రోజురోజూకి వాటి పరిమాణం పెరుగుతూ వచ్చింది. లడెర్మటాలజిస్టు దగ్గరకు వెళ్లాం. 'ఇది పిల్లల్లో చాలా సాధారణమైన అంశమని, నులిపురుగల వల్లే ఇలా వచ్చి ఉండొచ్చు' అని, మందులు ఇచ్చారు. వాటిని ఎన్ని రోజులు మింగినా లాభం లేకుండా పోయింది. పరిస్థితి మరింత తీవ్రం అయింది. మచ్చలు పెద్దవి అయ్యి, నా ముఖాన్ని నేనే చూసుకోలేకపోయాను. ఆ మచ్చలు తగ్గాలని ఇతర చికిత్సలు కూడా తీసుకున్నాను. అయినా తగ్గలేదు.

దాంతో క్లాసులో తోటి పిల్లలు నావైపు విచిత్రంగా చూడసాగారు. ఆ మచ్చలు కనబడకుండా మందపాటి మేకప్ వేసుకుని కొన్ని నెలలు స్కూలుకు వెళ్లాను. ఎన్ని రోజులైనా మచ్చలు తగ్గకపోవడంతో మరొక చర్మవ్యాధి నిపుణుని సంప్రదించాం. వారు చర్మ పరీక్షలు చేసి, బొల్లి (ల్యూకోడెర్మా) వ్యాధి అని నిర్ధారించారు. చర్మానికి ప్రమాదం కలిగించే మేకప్ వేయొద్దని చెప్పి, ట్యాబ్లెట్లు ఇచ్చారు. ఎనిమిది సంవత్సరాల పాటు ఆ మందులు వాడాను.

**పెళ్లి అవ్వడం కష్టమన్నారు...** రోజూ వారీ పనుల కోసం దుకాణానికి, బజారుకు, స్కూలుకు వెళ్లినప్పుడు నా ముఖాన్ని స్కార్ఫ్‌తో కప్పుకుని వెళ్లాను. దానికి స్కూలు యాజమాన్యం ఒప్పుకోలేదు. అమ్మనాన్నలు సంతకం చేసి ఇచ్చిన లెటర్ ఆధారంగా నన్ను స్కూల్లో స్కార్ఫ్‌తో అనుమతించారు. భయంభయంగానే స్కూల్‌డేస్ గడిచాయి. తెలియని వాళ్లు, స్నేహితులు, ఉపాధ్యాయులు, టీచర్లు, బంధువులు అందరూ నన్ను వింతగా చూసేవారు. స్కూల్లో నన్ను 'ముసుగు అమ్మాయి' అని పిలిచేవారు. నా ముఖానికి ఏం అయ్యిందో చూపించాలని అడుగుతుండేవారు. ఒక్కోసారి స్కార్ఫ్ తీసి మరీ చూసేవారు. జాలిగా చూసేవారు. భవిష్యత్తులో పెళ్లి చేసుకునేందుకు ఎవరూ ముందుకు రారని ఆట పట్టించేవారు. అప్పుడు నా మనసు ఎంతో వేదనకు గురయ్యేది. నాలో నేను కుమిలిపోయాను. మా అమ్మనాన్నలు కూడా నన్ను చూసి చాలా బాధపడ్డారు. కాని వారు ధైర్యం తెచ్చుకుని నన్ను మంచిగా చదవమని ప్రోత్సహించేవారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com